# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 111 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 23 - ఏప్రిల్ - 2025


## మూడేళ్లలో అధికారంలోకి వచ్చి చర్యలు తీసుకుంటామన్న కేటీఆర్




- లగచర్ల బాధితులను కొంతమంది పోలీసులు వేధిస్తున్నారని తెలిసిందన్న కేటీఆర్
- సీఎం క్షమాపణ చెప్పాలని, పోలీసులను తొలగించాలని డిమాండ్
- చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టుకు వెళతామని హెచ్చరిక

వికారాబాద్ : లగచర్ల బాధితులను ఇంకా కొందరు పోలీసులు వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి అధికారుల పేర్లను రాసిపెట్టుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు అతిగా ప్రవర్తించిన అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జూన్ 14న గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

# నామినేషన్ల పరిశీలన మొదలైంది

- గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ఎంట్రీలు
- జ్యూరీ ఛైర్మన్ జయసుధకు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి
- జూన్ 14న హైటెక్స్ వేదికగా గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానం
- త్వరలోనే సీఎం చేతుల మీదుగా గద్దర్ అవార్డుల లోగోను ఆవిష్కరించనున్నారు.
- జూన్ 14న హెచ్ఐసీసీ వేదికగా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం జరుగనుంది.




హైదరాబాద్ : తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను ప్రతి ఒక్కరు గొప్పగా మాట్లాడుకునేలా ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ఊరిపిపోసిన గద్దర్ పేరుతో అవార్డులు ఇవ్వడం సముచిత నిర్ణయమేనన్న భట్టి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచేలా వేడుకలు ఉంటాయన్నారు. ఇందుకు సినీ పరిశ్రమ పెద్దలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జూన్ 14న హెచ్ఐసీసీ వేదికగా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం జరుగనుంది. రాష్ట్ర ప్రభుత్వం తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సహజ నటి జయసుధ జ్యూరీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న గద్దర్ అవార్డులను జూన్ 14న ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా అంగరంగవైభవంగా మిగతా..2లో

## ఒక్క పరీక్ష ఫలితం కోసం..

# ముగ్గురు మంత్రులు..!





- హంగు ఆర్భాటాలతో చేపడుతూ మంత్రులు అభాసు పాలవుతున్నారు.
- చిన్న పనిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రచారం కల్పించుకోవడం పరిపాటిగా మారింది.
- తాజాగా ఇంటర్ పరీక్షల ఫలితాలను ముగ్గురు మంత్రులు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది.

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో ప్రతి పని ప్రహసనంగా మారుతున్నది. ఏ పని చేసినా హంగు ఆర్భాటాలతో చేపడుతూ మంత్రులు అభాసు పాలవుతున్నారు. మిగతా..2లో


# 'మీరు అందించిన సాయం చూస్తుంటే గుండె బరువెక్కుతోంది'..

- విరాళం చూసి గుండెనిండా సంతోషంగా అనిపించిందని కేటీఆర్ ఎమోషనల్ అయ్యారు.
- అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.
- కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న బీఆర్ఎస్




## టేకాఫ్ సమయంలో

# విమానంలో మంటలు.



- ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 294 మంది ఉన్నట్లు తెలుస్తోంది.
- ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాకుండా అంతా సురక్షితంగా బయటకొచ్చారు.
- డెల్టా బృందాలు మా కస్టమర్లను వీలైనంత త్వరగా వారి తుది గమ్యస్థానానికి చేరుస్తాయని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది.

# హైదరాబాద్ మెట్రో రైలుకు బెట్టింగ్ యాప్స్ సెగ..

- హైదరాబాద్ మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్ ప్రచారం ఆరోపణలు
- హైకోర్టులో మెట్రో సంస్థపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు
- న్యాయవాది నాగూర్‌బాబు పిటిషన్
- ప్రతివాదులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఈడీలను చేర్చిన న్యాయవాది



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల సెగ తాజాగా హైదరాబాద్ మెట్రో రైలు సంస్థను కూడా తాకింది. మెట్రో రైళ్లలోనూ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రచారాలు నిర్వహించారంటూ ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. న్యాయవాది నాగూర్‌బాబు ఈ పిల్‌ను దాఖలు చేశారు. ప్రజా రవాణా వ్యవస్థగా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన మెట్రో రైలు సంస్థ, చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ వ్యాజ్యంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) సహా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కూడా ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. బెట్టింగ్ యాప్‌ల బారిన పడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది యువత ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం తీవ్రత సంతరించుకుంది. ఇప్పటికే ఈ కేసులో భాగంగా పలువురు సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, యూట్యూబర్‌లపై పోలీసులు కేసులు నమోదు చేసి, కొందరికి నోటీసులు జారీ చేయగా, మరికొందరిని విచారించిన విషయం తెలిసిందే. తాజాగా మెట్రో రైలు సంస్థపై పిల్ దాఖలు కావడం గమనార్హం.

## అధికారుల అరెస్ట్‌లపై

## వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి

# హోం మంత్రి అనిత



- టీడీపీ ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదు
- తప్పుడు పనులు చేయడం వల్ల అధికారులు ఇబ్బంది పడుతున్నారన్న హోంమంత్రి
- అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరైనా పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం
- తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు.

## అమెరికా ఉపాధ్యక్షుడు

## జేడీ వాన్స్ భారత పర్యటన



- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు వాణిజ్యం, రక్షణపై దృష్టి
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చల విధివిధానాలు ఖరారు
- జైపూర్‌లో వాన్స్ ప్రసంగం
- ఇరుదేశాల వృద్ధికి ట్రంప్ ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడి

## జమ్ముకశ్మీర్‌లో

# పర్యటకులపై ఉగ్రదాడి

## ముగ్గురు మృతి- పలువురికి గాయాలు

- జమ్ముకశ్మీర్‌లో పర్యటకులపై కాల్పులకు తెగబడిన ఉగ్రవాదులు
- గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు ప్రకటించారు.
- జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఈ దాడిని ఖండించారు.
- భవిష్యత్తులో దాడులను నివారించడానికి చర్యలు తీసుకోవాలి.



జమ్ముకశ్మీర్ : జమ్ముకశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడటం వల్ల ముగ్గురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. మిగతా..2లో

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడిపై

# ప్రధాని మోదీ ఆరా..

## అమిత్‌షాకు కీలక ఆదేశాలు..




జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు దొంగ దెబ్బ తీశారు. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్‌గామ్‌లో పర్యాటకులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపారు. మిగతా..2లో

- గాయపడ్డ వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.
- దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
- సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు.
- ఖండించడానికి కూడా మాటలు సరిపోవంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మూడేళ్లలో అధికారంలోకి

# వచ్చి చర్యలు తీసుకుంటామన్న కేటీఆర్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, లగచర్ల భూసేకరణ వివాదంలో మహిళలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. బాధ్యులైన పోలీసు అధికారులను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తాము జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ), జాతీయ మహిళా కమిషన్‌లను ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక తర్వాత అయినా రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోని పక్షంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. ఎన్‌హెచ్ఆర్సీ సూచించిన విధంగా ఆరు వారాల్లోగా చర్యలు తీసుకోకుంటే రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి పాత్ర ఉందని భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. లగచర్లలో భూసేకరణపై హైకోర్టు స్టే విధించినప్పటికీ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కేటీఆర్ అన్నారు. దీనిని వెంటనే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# టేకాఫ్ సమయంలో విమానంలో మంటలు.

అమెరికాలో విమాన ప్రయాణికులకు పెను ప్రామదం తప్పింది. ఓర్లాండో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంలో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. అప్రమత్తమైన అధికారులు సకాలంలో స్పందించారు. విమానంలోని ప్రయాణికులను అత్యవసర స్లైడ్‌ల సాయంతో బయటకు తీసుకొచ్చారు. ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 294 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్ 1213, సోమవారం ఉదయం 11:15 గంటల సమయంలో ఓర్లాండో ఎయిర్‌పోర్ట్ నుంచి హార్ట్స్‌ఫీల్డ్–జాక్సన్ అట్లాంటా అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరింది. 282 మంది ప్రయాణికులు, 10 మంది విమాన సిబ్బంది, ఇద్దరు పైలట్లతో విమానం టేకాఫ్ కోసం రన్‌వేపై సిద్ధంగా ఉంది. కాసేపట్లో టేకాఫ్ అవుతుంది అనగా విమానం ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ స్లైడ్స్ నుంచి ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాకుండా అంతా సురక్షితంగా బయటకొచ్చారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. తమ ప్రయాణీకులు తమకు ఎంతగానో సహకరించారని.. ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నామని ఎయిర్‌లైన్స్ అధికారులు చెప్పారు. అంతేకాదు ప్రయాణీకులకు ఎదురైన ఈ అనుభవానికి క్షమాపణలు కోరుతున్నామని తెలిపారు. ప్రయాణీకుల భద్రత కంటే తమకు మరేమీ ముఖ్యం కాదని.. డెల్టా బృందాలు మా కస్టమర్లను వీలైనంత త్వరగా వారి తుది గమ్యస్థానానికి చేరుస్తాయని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. మంటల్లో చిక్కుకున్న విమానాన్ని పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడిపై ప్రధాని మోదీ ఆరా..

# అమిత్‌షాకు కీలక ఆదేశాలు..

ఉగ్రవాదుల కాల్పుల్లో ఐదుగురు చనిపోగా 10 మందికి పైగా గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. సంఘటనా స్థలానికి భారీగా భద్రతా బలగాలు చేరుకుని.. కూంబింగ్ నిర్వహిస్తున్నాయి..

### అమిత్ షాకు ప్రధాని మోదీ ఫోన్..

ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయ్యింది. సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. ఉగ్రదాడిపై ఆరా తీశారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమిత్‌షాను పహల్‌గామ్‌కు వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఉగ్రదాడి ఘటనపై హోంశాఖ అత్యున్నత స్థాయి సమీక్ష సమావేశానికి పిలుపునిచ్చింది..

### ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం..

పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఖండించారు. దాడికి పాల్పడిన నేరస్థులు.. క్రూరులు.. అంటూ పేర్కొన్నారు. ఖండించడానికి కూడా మాటలు సరిపోవంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాల్పులు జరిపిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి. పహల్‌గామ్‌లో అమర్‌నాథ్ యాత్రికుల బేస్ క్యాంప్ ఉంటుంది. ఇప్పటికే అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యింది. ఇదే సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డ ఓ మహిళా టూరిస్ట్ సమాచారం ఇవ్వడంతో కాల్పుల ఘటన గురించి అధికారులకు సమాచారం అందింది. ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులతో పాటు స్థానికులకు కూడా గాయాలైనట్టు తెలుస్తోంది,. జమ్ముకశ్మీర్ లోని కొన్ని ప్రాంతాల్లో అసలు ఉగ్రవాదుల జాడ ఉండదు.. పహల్‌గామ్ కూడా అందులో ఒకటి.. ఇక్కడికి దేశ విదేశాల నుంచి టూరిస్టులు తరలివస్తుంటారు.. మార్చిలో భారీగా మంచు కురియడంతో ఆ ప్రాంతానికి భారీగా టూరిస్టులు తరలివచ్చారు. ట్రెక్కింగ్ వెళ్లిన టూరిస్టులను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ముగ్గురు ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్టు ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. ఈ దాడి వెనుక లష్కర్ ఉగ్రవాదుల హస్తమున్నట్టు అనుమానిస్తున్నారు. బైసరీన్ వ్యాలీని చూసేందుకు వచ్చిన వాళ్లను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. ఏడుగురు ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఉగ్రవాదుల కాల్పుల్లో గుజరాత్ , మహారాష్ట్ర , కర్నాటక , తమిళనాడు, ఒడిశాకు చెందిన పర్యాటకులకు గాయాలయ్యాయి.

## 'మీరు అందించిన సాయం

# చూస్తుంటే గుండె బరువెక్కుతోంది'..

హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం లగచర్ల మహిళలు విరాళం ప్రకటించారు. మంగళవారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి రూ.లక్ష అందించారు. విరాళం చూసి గుండెనిండా సంతోషంగా అనిపించిందని కేటీఆర్ ఎమోషనల్ అయ్యారు. కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న బీఆర్ఎస్‌కు.. ఉడతాభక్తిగా లగచర్ల గిరిజన మహిళలు సహాయం చేశారని అన్నారు. లగచర్ల గిరిజనులను పోలీసుల చేత ప్రభుత్వం ఎంతో హింసించిందని అన్నారు. ఆ ఘటనను ఎవరు మర్చిపోయినా.. బీఆర్ఎస్ మర్చిపోదని.. అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

### : ఆ జిల్లాలకు బిగ్ రెయిన్ అలర్ట్

మరోవైపు, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలకేంద్రంలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ సభకు సర్వం సిద్ధం చేస్తోంది. సభ నిర్వహణకు మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఏర్పాట్లలో ఆ పార్టీ అధినాయకత్వం బిజీబిజీగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ కావడంతో ఇటు పార్టీ శ్రేణులతో పాటు అటు ప్రజానీకంలోనూ ఆసక్తి నెలకొంది. స్థాయి వ్యక్తితోనే నాకు పోటీ.. కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు ఈ సభను బీఆర్ఎస్ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. స్వయంగా పార్టీ అధినేత కేసీఆరే సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండటం గమనార్హం. సభా స్థలి ఎంపిక, వాహనాల కూర్పు, జన సమీకరణ విధానం ఇలా అన్నింటిపై కేసీఆర్ ఆలోచనలు ఇమిడి ఉన్నట్లుగా పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ సభకు లక్షలాదిగా జనాలను తరలించాలనే లక్ష్యంతో ఆ పార్టీ నాయకత్వం పావులు కదుపుతోంది.

# మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

మే 2న అమరావతిలో జరిగే ప్రధానమంత్రి మోదీ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. విమానాశ్రయం నుంచి సభ ప్రాంగణం వరకు రహదారి అభివృద్ధితో పాటు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

### సభా ప్రాంగణానికొచ్చే రోడ్లకు మెరుగులు

అమరావతి, : ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన రాజధాని అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పర్యటన ఏర్పాట్ల నిమిత్తం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం విజయవాడలోని జల వనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో సమావేశమైంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రధాని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా ఆహారం, తాగునీరు వంటి వసతుల కల్పనలో ఏ మాత్రం రాజీపడరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని సూచించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీసుల అధికారులను ఆదేశించారు. గ్రామీణ రహదారులు అయినందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో చిలకలూరిపేట, విశాఖపట్నంలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. మోదీ సభను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోదీ మే 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని సీఎస్ విజయానంద్ తెలిపారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడి నుంచి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపు గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు తమ బృందాలతో కలసి అప్పగించిన పనులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఏర్పాట్లలో ఇతర ఏ విధమైన సమస్యలున్నా నోడల్ అధికారి వీరపాండ్యన్‌తో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధాని కార్యక్రమాల పర్యవేక్షణ నోడల్ అధికారి వీరపాండ్యన్ ప్రజెంటేషన్ ద్వారా పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ ప్రధాని షెడ్యూల్‌ను ప్రకటించారు. రెండు గంటల పాటు సాగే ప్రధాని పర్యటనకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# అధికారుల అరెస్ట్‌లపై వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి



అమరావతి : టీడీపీ ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. తాము కూడా చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నామని అప్పుడు కూడా తమపై కేసులు నమోదయ్యాయని చెప్పారు. తమవల్ల ఏ ఆఫీసర్ కూడా ఇబ్బంది పడిన పరిస్థితి లేదన్నారు. తప్పుడు పనులు చేయడం వల్ల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజావేదిక కూల్చినప్పటి నుంచి విధ్వంసం మొదలుపెట్టారని అనిత తెలిపారు. తమ పార్టీ నేతలందరిపై అక్రమ కేసులు పెట్టారని గుర్తుచేశారు. టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని, మహిళలని కూడా చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. టీడీపీ నాయకులపై వేధింపులకే సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరైనా పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సాక్ష్యాలన్నీ సేకరించాకే చర్యలు మొదలుపెట్టారని అనిత వెల్లడించారు. "తప్పుచేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. గత ముఖ్యమంత్రితో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందే. గత ప్రభుత్వంలో తప్పుచేసిన వారి పట్ల చట్టపరంగానే వెళ్తున్నాం. వారి సర్కార్?లో పనిచేసిన ఆఫీసర్?ల అరెస్ట్?లపై వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి వంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు." – అనిత, హోం మంత్రి : టీడీపీ సర్కార్?లో పనిచేసిన అధికారులు ఏనాడూ ఇబ్బంది పడలేదని అనిత వివరించారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారేకానీ అధికారుల అరెస్ట్ జరగలేదని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా జనంలోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకే డోర్ డెలివరీ హత్య కేసులో పునర్? విచారణ జరుగుతోందని అనిత స్పష్టం చేశారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటన

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చల విధివిధానాలు ఖరారయ్యాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రకటించారు. తన భారత పర్యటనలో భాగంగా జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీల దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. అమెరికా, భారత్ రెండూ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నారని వాన్స్ స్పష్టం చేశారు. భారత్‌తో న్యాయమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని ట్రంప్ ప్రభుత్వం కోరుకుంటుందని, భాగస్వామ్య దేశాలతో మంచి ఒప్పందాలు చేసుకోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని వాన్స్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా ఇంధనంతో పాటు, అత్యాధునిక ఎఫ్35 యుద్ధ విమానాలను విక్రయించడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సోమవారం రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకున్న జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మిరాబెల్‌లకు రాజస్థాన్ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. మంగళవారం ఉదయం వారు చారిత్రక ఆమెర్ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఉప ముఖ్యమంత్రి దియా కుమారి వారికి స్వాగతం పలికారు. అలంకరించిన ఏనుగులు, రాజస్థానీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలతో వాన్స్ కుటుంబానికి ఆత్మీయ ఆహ్వానం లభించింది. వారి పర్యటన నేపథ్యంలో ఆమెర్ కోటను సందర్శకులకు 24 గంటల పాటు మూసివేశారు. అంతకుముందు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ విస్తృత స్థాయి చర్చలు జరిపారు. రక్షణ సహకారం, ఇంధనం, ఆధునిక సాంకేతికతలు, వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇరు దేశాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించడాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. భారత్‌కు తాము భాగస్వాములుగా వచ్చామని, సంబంధాలను బలోపేతం చేసుకోవడమే తమ లక్ష్యమని జైపూర్ ప్రసంగంలో వాన్స్ అన్నారు. "గతంలో కొన్నిసార్లు వాషింగ్టన్ ప్రధాని మోదీకి బోధించే వైఖరితో వ్యవహరించింది. మేము దానికోసం ఇక్కడకు రాలేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీకి ఉన్న ప్రజాదరణ అమోఘమని, ఆయన రేటింగ్‌లు తనకు అసూయ కలిగించేలా ఉన్నాయని తాను మోదీతో అన్నట్లు వాన్స్ తెలిపారు.

## జూన్ 14న గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

# – నామినేషన్ల పరిశీలన మొదలైంది

మొదటి పేజి తరువాయి



గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్ ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో నిర్వహించిన కర్టెన్ రైజర్ మీడియా సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, జ్యూరీ ఛైర్మన్ జయసుధ, ఐఅండ్ పీఆర్ ఎండీ హరీశ్‌లు హాజరై గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ఎంట్రీలను ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం చేతుల మీదుగా జ్యూరీ ఛైర్మన్ జయసుధకు అందజేశారు. పేరుతో ఫిల్మ్ అవార్డులు ఇవ్వడానికి అనేక కారణాలు : ఈ సందర్భంగా జ్యూరీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన భట్టి విక్రమార్క నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేయాలని సూచించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ దశాబ్దకాలంగా ఎలాంటి ప్రోత్సాహకాలు, అవార్డులకు నోచుకోలేదన్న డిప్యూటీ సీఎం ఇంకా నిర్లక్ష్యం చేయడం మంచి సంప్రదాయం కాదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం అవార్డులను ప్రకటించినట్లు తెలిపారు. గద్దర్ పేరుతో ఫిల్మ్ అవార్డులు ఇవ్వడానికి అనేక కారణాలున్నాయన్న విక్రమార్క తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ఊపిరిపోసిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి పేరుతో అవార్డులు ఇవ్వడం సముచిత నిర్ణయమేనన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల పట్ల ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని, ప్రతి ఒక్కరు గొప్పగా మాట్లాడుకునేలా అవార్డుల వేడుకలను నిర్వహిస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గద్దర్ పేరుతో ఇచ్చే అవార్డులపై ఎన్ని విమర్శలు వచ్చిన ఆయన పేరుతోనే అవార్డులు ఇస్తామని సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. జూన్ 14న ఘనంగా వేడుకలు నిర్వహించి అవార్డులు ఇస్తామని, ఇకపై హైదరాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారాన్ని అందిస్తుందన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు, ఉర్దూ చిత్రపరిశ్రమను ప్రోత్సహించాలని గద్దర్ ఫిల్మ్ అవార్డులు 24ను మొదలుపెట్టాం. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తన కళ ద్వారా విశ్వవ్యాప్తం చేసింది గద్దర్. జరిగే ప్రక్రియలో రాగద్వేషాలకు, భవబంధాలకు అతీతంగా జ్యూరీ సభ్యులు విజేతలను సెలక్ట్ చేస్తారు." – భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం గద్దర్ ఫిల్మ్ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న సినిమాలను జ్యూరీ సభ్యులు మంగళవారం నుంచి చూస్తారని, మే నెలాఖరు కల్లా వాటిని పూర్తి చేసి జ్యూరీ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. సీఎం సూచనలతో ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. జ్యూరీ ఛైర్మన్‌గా తనను నియమించడం పట్ల నటి జయసుధ ఆనందం వ్యక్తం చేశారు. అవార్డుల ప్రక్రియ తనకు ఎంతో సవాల్‌గా నిలుస్తుందన్న ఆమె జ్యూరీ సభ్యులతో కలిసి ఉత్తమ చిత్రాలను ఎంపిక చేస్తామని తెలిపారు. లోగో ఆవిష్కరణ వాయిదా : పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీ శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించింది. పోప్ ఫ్రాన్సిస్ మూడు రోజుల సంతాప దినాల కారణంగా గద్దర్ అవార్డుల లోగో ఆవిష్కరణ వాయిదా వేశారు. త్వరలోనే సీఎం చేతుల మీదుగా గద్దర్ అవార్డుల లోగోను ఆవిష్కరించనున్నారు. మీడియా సమావేశం అనంతరం గద్దర్ అవార్డుల ఎంట్రీకి వచ్చిన చిత్రాల్లోని 35 చిత్రాన్ని జ్యూరీ సభ్యులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి వీక్షించారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం 2024 సంవత్సరానికి గాను తెలుగు, ఉర్దూ భాషల్లో 11 కేటగిరిలో నామినేషన్లను ఆహ్వానించగా, 1248 నామినేషన్లు దాఖలయ్యాయి. వాటిని 15 మంది జ్యూరీ సభ్యులు పరిశీలించి ఉత్తమ చిత్రాలను అవార్డులకు ఎంపిక చేయనున్నారు. అలాగే 2014 నుంచి 2023 డిసెంబర్ 31 వరకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు ఏడాదికి ఒక్కో చిత్రాన్ని గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు ఎంపిక చేయనుండగా ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి, చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లతో ప్రత్యేకంగా వ్యక్తిగత అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# జమ్ముకశ్మీర్‌లో పర్యటకులపై ఉగ్రదాడి – ముగ్గురు మృతి

మొదటి పేజి తరువాయి

క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు ప్రకటించారు. కాల్పుల నేపథ్యంలో భద్రతా దళాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నాయి. గాయపడ్డ వారిలో ఒకరిని ఉగ్రవాదులు తలలో కాల్చినట్టు తెలుస్తోంది. కాల్పులు జరిగిన ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గామ్‌లోని బైసరన్ ప్రాంతాన్ని ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ముష్కరులు అతి సమీపం నుంచి పర్యాటకులపై కాల్పులకు పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలిసిందని చెప్పారు. గాయపడ్డ వారిలో కొందరిని గుర్రాల ద్వారా కిందకు తీసుకొచ్చినట్టు తెలిపారు. సహాయక చర్యల కోసం ఓ హెలికాప్టర్‌ను రంగంలోకి దించారు. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉందన్నారు. ఉగ్రదాడి నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. కశ్మీర్‌లో కొంత కాలంగా పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఈ కాల్పులు జరుగుతున్నాయి. "నా భర్త తలకు గాయమైంది. ఈ దాడిలో అనేక మందికి గాయాలయ్యాయి" అని ఓ బాధిత మహిళ పీటీఐ వార్తా సంస్థకు ఫోన్‌లో తెలిపింది. సదరు మహిళ తన వివరాలు వెల్లడించనప్పటికీ, ఆసుపత్రికి తరలించాలని వేడుకుంది. అయితే, అంతకుముందు బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంలో భద్రతా దళాలు వెంటనే అక్కడకు వెళ్లినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

'పిరికిపంద చర్య'

జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఈ దాడిని ఖండించారు. "పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన పిరికిపంద దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇటువంటి హింస ఆమోదయోగ్యం కాదు." అని ఎక్స్?లో పోస్టు పెట్టారు. " కశ్మీర్ ఎప్పుడూ పర్యటకులను హృదయపూర్వకంగా స్వాగతించింది. ఈ ఘటన పరిస్థితిని చాలా ఆందోళనకరంగా చేసింది. ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలి. నేరస్థులను కఠినంగా శిక్షించాలి. సందర్శకుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. భవిష్యత్తులో దాడులను నివారించడానికి చర్యలు తీసుకోవాలి. బాధితులు, వారి కుటుంబాలతో మా ఆలోచనలు ఉన్నాయి." అని ముఫ్తీ పేర్కొన్నారు.

# ఒక్క పరీక్ష ఫలితం కోసం.. ముగ్గురు మంత్రులు..!

చిన్న పనిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రచారం కల్పించుకోవడం పరిపాటిగా మారింది. తాజాగా ఇంటర్ పరీక్షల ఫలితాలను ముగ్గురు మంత్రులు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. ఎడ్యుకేషన్ మినిస్టర్ అందుబాటులో లేని పక్షంలో.. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధిత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉండటంతో ఇదే సందని కోతికి కొబ్బరి కాయ దొరికింది అన్న చందంగా కాంగ్రెస్ మంత్రులు తమ ప్రచార యావకు తెరతీశారు. డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిన్ననేమో డిప్యూటీ సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అయోమయానికి గురి చేసింది. దీంతో గుర్తింపు కోసం ఆ పార్టీలోని నాయకులు ఎంత తపన పడుతున్నారోనని ఇలాంటి సంఘటనలు రుజువు చేస్తున్నాయని ప్రజలు, మీడియా ప్రతినిధులు చర్చించుకుంటున్నారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు.

# సంపాదకీయం

## నారాయణబాబు కవిత్వ ఆల్కెమీ

"కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసును" అని దేవరకొండ బాల గంగాధర తిలక్ ప్రకటిస్తూ ఓ నలుగురు కవుల పేర్లు ఇచ్చాడు. కానీ కవిత్వాన్ని ఆల్కెమీ (రసచర్య) చేయగల తెలుగుకవి శ్రీరంగం నారాయణబాబు మాత్రమే! తన కాలం నాటి భావకవులు రాత్రి ఆకాశాన్ని పూలతోటగాను, నక్షత్రాలను పూలుగాను వర్ణన చేశారు. నారాయణబాబు "నల్లని త్రాచుకోరలు/ తెల్లని మశూచి కుండలు/ గగనమ్మున చుక్కలు" అని రాయగలిగాడు. తానూ, శ్రీశ్రీ తొలినాళ్లలో భావకవిత్వాన్ని రాశామని, అనంతర కాలంలో దానిని తామే విసిరికొట్టామని నారాయణబాబు అన్నాడు. పురిపండా అన్నట్లు "తొలిదినాల్లో నారాయణబాబు అచ్చమైన భావకవి. కట్టుబడిలో, జుత్తులో, వేషంలో కూడా!" కవిత్వంపై నారాయణబాబు తన అభిప్రాయాన్ని ఇలా ప్రకటించాడు: "కవిత్వమంటే అతి మృదులమైనదీ, బహుసరళమైనదీ, మందుగుండులాంటిదీ. జాగ్రత్త! ఖబడ్దార్! సాంద్రతరమైన నిబిడమైన భాషావిపిన విటపీ వీథుల గంభీరత కాదుబీ గుబురులు గుబురులుగా గుమిగూడిన పాదపశ్యామల పత్రాళిలో అలముకొంటున్న నీరవ నీరంధ్ర భయదాంధకార జీమూతాళి!" 1930-%50 సంవత్సరాల నడుమ నారాయణబాబు రాసిన నలభై కవితల్ని ఆరుద్ర 1972లో 'రుధిరజ్యోతి' కవితా సంపుటిగా ముద్రించాడు. 47 ఏళ్ళ తరువాత 2019లో ఈ పుస్తకాన్ని విజయనగరం నుండి ఎన్. కె. బాబు పునర్ముద్రించాడు. 'కపాలమోక్షం' కవితలో శివుని తపస్సును ఉగ్రంగా, స్వభావసిద్ధంగా వర్ణిస్తాడు నారాయణబాబు. మునులూ, ప్రాణులూ శివుడిని తపస్సు వీడమని ప్రార్థిస్తారు. కళ్ళు తెరిచేసరికి చేతి లోని బ్రహ్మకపాలం నశించిపోతుంది. భిక్షాపాత్రగా కపాలం కావాలని "పటపట పళ్ళు కొరికినాడు" శివుడు. "తురకల గోరీలందున/ క్రైస్తవుల సమాధులందున/ హిందూ శ్మశానవాటుల/ కపాలములు వికవిక నవ్వినవి" అంటాడు. ఔను! మతం మానవులకే గాని, కపాలాలకు లేదు కదా! అదే సమయంలో భగత్ సింగ్‌ను ఉరితీస్తారు. "భారతవీరుని/ కపాల మొక్కటి/ కపర్ది చేతిని/ రివ్వున వాలింది" అని రాస్తాడు నారాయణబాబు, భగత్ సింగ్ పేరు చెప్పకుండానే! శివుని కంటి మంటకు చేతిలోని బ్రహ్మకపాలం నశిస్తే దాని స్థానంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ పుర్రె చేరిందట. దేశభక్తుని పుర్రె బ్రహ్మకపాలం కంటే గొప్పదని ధ్వనిస్తోంది కదూ! పౌరాణిక ఇతివృత్తాన్ని నేరుగా తీసుకొని, ఆధునిక సంఘటనకు ముడిపెట్టి గొప్ప ఫలితాన్ని సాధిస్తాడు. ఈ కవిత చదివిన రోణంకి అప్పలస్వామి "నారాయణబాబు కవనం మన్ను నుంచి మానవులను సృష్టిస్తుంది," అన్నాడు. "వెయ్యేళ్ళ తెలుగు కవితా భవనానికి నారాయణబాబు ఈ 'కపాలమోక్షం' ద్వారా ఒక ఆధునిక కవితా గవాక్షాన్ని ఆవిష్కరించాడు" అని విశ్లేషిస్తాడు సోమసుందర్. 'ఊరవతల' కవితలోని ఈ పంక్తులను చూడండి: "పోయిన ఆ యేటి నవ్వే/ పుక్కిట నెమరేసుకుంటు/ గండశిల నీడ లోన/ కనుమోడ్చెను/ గార్దభస్వామి" %-% ఇక్కడ కవి ఎండిన సెలయేరును వర్ణిస్తున్నాడు. కెరటాల పొంగును ఏటి నవ్వుగా ఉత్ప్రేక్షించాడు. ప్రస్తుతం ఏరు ఎండిపోయింది. ఆ పొంగును గాడిద తన నోటి నురుగుగా నది గతకాలపు ఉచ్ఛ స్థితిని నెమరు వేసుకుంటుందట. "బ్రహ్మజెముడు కంచె మధ్య/ పూర్ణిమ సంధ్యల్లోన/ గడియైనా ఉదయాద్రిని/ రుధిరజ్యోతై వెలిగే జాబిల్లి/ మృతశరీర ఆక్రమణ/ ఘటాకాశ అరుణారుణ/ రక్తసిక్త మోముతోడ.. గాజుకళ్ళ పురిటి పిల్ల!" తల్లిచే పారేయబడ్డ రక్తసిక్త పురిటిపిల్లను రుధిరజ్యోతై వెలిగే జాబిల్లిగా ఊహ చేయడం నారాయణబాబుకే తెలిసిన విద్య. "శ్రీశ్రీ కవిత ఛందస్సుల జలపాత వేగంతో ఉరకలిడి బాహ్యస్వరూపంతో పాఠకుణ్ణి లోగొంటే, నారాయణబాబు కవిత సెలయేటి మార్దవంతో పఠిత హృదయంలో చేరి అనంత భావజాలాన్ని ప్రేరేపుతుంది," అని సోమసుందర్ తీర్పునిస్తాడు. "రుధిర జ్యోతిర్/ జ్వలనా లలనా/ ప్రియుండ!/ విప్లవ ఋషిని/ విద్రోహ కవిని," అని రాస్తాడు నారాయణబాబు. రుధిరజ్యోతిర్జ్వలనాన్ని లలనతోను, ఋషిని విప్లవంతోనూ సంపర్కం చేయించి, కొత్తదైన రసాయన చర్యను కలిగిస్తాడు. పాఠకుల మనసుల్లో భావాన్ని గింగిర్లు కొట్టిస్తాడు. 'విద్రోహం' అనే పదం నజ్రుల్ ఇస్లాం ప్రభావంలో నారాయణబాబు రాశాడు. 1930ల్లో బంగ్లా మహాకవి నజ్రుల్ ఇస్లాం, హరీంద్రనాథ ఛటోపాధ్యాయల ప్రభావం దేశమంతటా ప్రసరించింది. "భారతీయ సంప్రదాయం ఇతని కవితలో చక్కగా జాలు వారుతూ ఉంటుందిబీ అధివాస్తవికత ఉందంటారే గాని నారాయణబాబు సర్రియలిస్టు కాదు. చివరికి 'మౌన శంఖం' అనే ఒక్క సర్రియలిస్టు కవిత రాశాడు. అంతే!" అని రోణంకి అప్పలస్వామి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ప్రాచీన సాహిత్యంలో శ్రీకృష్ణదేవరాయల వారి 'ఆముక్తమాల్యద' కావ్యం ఎలాంటిదో, ఆధునిక సాహిత్యంలో నారాయణ బాబు 'రుధిరజ్యోతి' అలాంటిది. "పలికితుత్ప్రేక్షోపమలు" అని కంఠోక్తిగా చెప్పుకున్న రాయలవారు ఉత్ప్రేక్షాలంకారాన్ని చాలాచోట్ల తన కావ్యంలో వాడుకున్నారు. నారాయణబాబు కూడ 'రుధిరజ్యోతి'లోని కవితల్ని గొప్ప ఊహాశాలిత్వంతో రాశారు. 'ఆముక్తమాల్యద' ఆసాంతం రసవంతంగా ఉంటుంది. మనుచరిత్ర వరూధినీ ప్రవరుల ఘట్టం తరువాత చప్పగా ఉంటుంది. శ్రీశ్రీ కవిత్వం పెద్దన మనుచరిత్ర లాంటిది. మహాప్రస్థానం, ప్రాసక్రీడలు వదిలేస్తే ఇతర రచనలేవీ అంతగా చదవాలనిపించవు. శ్రీరంగం నారాయణ బాబు, శ్రీశ్రీ తాతాసహోదరులు. వీరికి దగ్గరి బంధువు ఆరుద్ర. ముగ్గురూ సమకాలికులై, పొయ్యి పొక్కిళ్ళ లాంటి సాహిత్యమిత్రులు. 1906లో శ్రీమంతుల ఇంట జన్మించాడు నారాయణబాబు. వైవాహిక జీవితం సుఖమయం కాకపోగా, విదుషీమణి అయిన బాలవితంతువుతో ప్రేమలో పడ్డాడు. ప్రేమ పరిణయంగా మారకముందే ఆమె మరణించింది. "చూడలేని పాపిష్టి తుఫాను ఊడపీకె లతను/ మోడైపోయి మామిడి చెట్టు మొహము వేలవేసె" అని భగ్నహృదయంతో భావగీతాలను ఆలపించాడు.

# సుప్రీం తీర్పు- కొన్ని కీలక ప్రశ్నలు



తమిళనాడు గవర్నర్ వ్యవహార శైలి మీద కొద్దీ రోజుల కిందట సుప్రీం కోర్టు ఒక నిర్దిష్టమైన తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగంలో ఉన్న సందిగ్ధతకు తెరదించిన తీర్పు ఇది. అందుకే ఇది విశిష్టమైనదంటున్నారు అందరూ. ఈ తీర్పు మీద దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ దుమారం రేపింది ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కఢ్. ఉప రాష్ట్రపతి రాజ్యాంగబద్ధమైన పదవి. అంటే అది క్రియాశీల రాజకీయాలకు అతీతమైనది. రాజ్యాంగ బద్ధమైన పదవులలో ఉన్నవారు ఇలా కోర్టుల మీద విరుచుకు పడటం దురదృష్టకర పరిణామం. అయితే ఇది మొదటిసారి కాదు. గతంలో పీఏ సంగ్మా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నప్పుడు న్యాయ క్రియాశీలత మీద విరుచుకుపడ్డారు. అనవసరమైన విషయాల మీద మాట్లాడటం వల్ల ఏమైనా ఇబ్బంది వస్తే వీరు చేపట్టిన రాజ్యాంగ బద్ధమైన పదవులు కాపాడుతాయని నమ్మకం. పెద్దలు లోపాయకారిగా వీరి చేత మాట్లాడించటం మరొక కారణం. అయితే, రాజకీయ పదవుల్లో ఉన్న ఎంపీల వంటివారు కూడా అడ్డూఅదుపు లేకుండా న్యాయ వ్యవస్థ మీద దూకుడుగా మాట్లాడటం సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో మనం మొదటిసారి చూస్తున్నాం. బీజేపీకి చెందిన నిషికాంత్ దుబే తీరు ఇందుకు నిదర్శనం. దుబే వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని బీజేపీ ప్రకటించినప్పటికీ, అది నమ్మశక్యంగా లేదు. గతంలో అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై వ్యవహారశైలి మీద కూడా కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందిబీ శాసనసభ రూపొందించిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా కూర్చున్న విషయం మీద. ఇప్పుడు తమిళనాడు గవర్నర్ చేసిన తప్పే అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా చేశారు. ఆ విషయాన్ని మనం ఈ వేదికలో చర్చించుకున్న సంగతి 'నమస్తే తెలంగాణ' పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అప్పుడు కోర్టు తగిన రీతిలో స్పందించలేదు. ఇప్పుడైనా స్పందించినందుకు న్యాయవ్యవస్థను అభినందించాలి. అయితే, ఎందుకోగానీ తమిళనాడు గవర్నర్‌ను కోర్టు అభిశంసించటానికి వెనుకాడింది. ఆయన స్టాలిన్ ప్రభుత్వంతో చేస్తున్న పోరాటాన్ని చూసీ చూడనట్టు ఊరుకుంది కానీ, గవర్నర్ దురుద్దేశాన్ని కోర్టు ఎండగట్టలేకపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయపార్టీకి ప్రతికూల పార్టీలు రాష్ట్రాల్లో నడుపుతున్న ప్రభుత్వాలకు గవర్నర్ ద్వారా ఇబ్బంది కలిగించటం ఈ నాటిది కాదు. కాంగ్రెస్ పార్టీ దీనికి తెరలేపింది. బీజేపీ ఈ చోద్యాన్ని ఒక కళగా మార్చింది. తెలంగాణ, కేరళ, తమిళనాడుల్లో జరుగుతున్నది మనం చూస్తున్నాం కదా. ఎవరిని గవర్నర్‌గా నియమించాలనే దానిమీద స్పష్టత లేకపోవటం ఒక బలమైన కారణం ఈ చోద్యానికి. గవర్నర్ వ్యవస్థను సంస్కరించటానికి ఏ పార్టీ ముందుకురావటం లేదు. ఈ వ్యవస్థతో ఇబ్బందులు పడిన తెలుగుదేశంతో సహా! మన రాజ్యాంగంలో కొన్ని సందిగ్ధమైన మాటలున్న సంగతి వాస్తవం. ఉదాహరణకు వీలైనంత త్వరగా, సరైన రీతిలో లాంటివి. గవర్నర్ విషయంలో ఈ సందిగ్ధ పదాలు బాగా ప్రస్ఫుటంగా కనపడుతాయి. రాజ్యాంగంలోని 200 అధికరణం ప్రకారం శాసనసభ ఒక బిల్లును రూపొందించిన తర్వాత ఆ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపాలి. తన వద్దకు వచ్చిన బిల్లు మీద గవర్నర్ మూడు విధాలుగా స్పందించవచ్చు. ఒకటి ఆమోదాన్ని తెలపటం, రెండు ఆమోదించటం లేదని తెలపటం, మూడు రాష్ట్రపతి పరిశీలనకు పంపుతానని తెలపటం, ఆమోదం తెలుపని పక్షంలో బిల్లును శాసన సభకు 'వీలైనంత త్వరగా వెనక్కి పంపాలి తనకున్న అనుమానాలు, సందేహాలను తెలుపుతూ. 'వీలైనంత త్వరగా' అంటే ఎప్పుడు? కొందరు మూడు నెలలు తీసుకోవచ్చు, కొందరు మూడేండ్లు తీసుకోవచ్చు. ఇక్కడ రాజ్యాంగం స్పష్టంగా చెప్పలేదు. ఇది మన రాజ్యాంగంలోని బలహీనత. మన రాజ్యాంగ నిర్మాతలు భావితరాల రాజకీయం ఏ రూపం దాల్చుతుందో ఆలోచించలేకపోయారు. రాజ్యాంగ నిర్మాతల్లో ఎక్కువమంది దేశభక్తి, దృఢచిత్తం మూర్తీభవించిన స్వాతంత్ర్య సమరయోధులు. కుటిల రాజకీయాలను వారు ఊహించలేకపోయారు. ఏ దేశ రాజ్యాంగమైనా ఒక ప్రాథమిక చట్టం. రాజ్యవ్యవస్థ ఏ విధంగా సాగాలనే దాని మీద కొన్ని విశాలమైన సూత్రాలను పొందుపరుచుతుందేకానీ, రోజువారీ వ్యవహారాలు ఎలా నడపాలనేది ఏ రాజ్యాంగమూ చెప్పదు. అది ప్రభుత్వాన్ని నడిపేవారు నిర్ణయించవలసిన పని. రాజ్యాంగ నిర్మాతల ఉన్నత ఆలోచనే ఇప్పుడు ఏకు మేకై కూర్చున్నది. నేటి రాజకీయ నేతలు చట్టాన్ని చాలా సంకుచిత కోణంలో, మరీ ముఖ్యంగా రాజకీయంగా ప్రయోజనం లభించే కోణంలో చూస్తున్నారు. అది గవర్నర్లు కానివ్వండి, శాసనసభ స్పీకరు కానివ్వండి. ఉపరాష్ట్రపతి కూడా ఈ కోవలోకి రావటం దురదృష్టం.సుప్రీంకోర్టు 2025, ఏప్రిల్ 8వ తేదీ తీర్పులో ఈ సందిగ్ధానికి తెరదించే ప్రయత్నం చేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో నిర్ణయం తీసుకోవటానికి కాలపరిమితి విధించింది. ఇష్టం వచ్చినంత సేపు బిల్లు మీద కూర్చోవటం కాదు, ఏ విషయమైనా నిర్దిష్ట కాలంలో నిర్ణయించాలని చెప్పింది సుప్రీంకోర్టు. రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్, రాష్ట్రపతి కాలయాపన చేసే పనికి స్వస్తి పలికింది కోర్టు. ఇది శాసన సభాపతికి కూడా అన్వయిస్తుందనటంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. గవర్నర్ కన్నా పై స్థానంలో లేదు కదా స్పీకర్ పదవి. నిర్ణయం తీసుకోవటంలో గవర్నర్‌కు, రాష్ట్రపతికి కాలపరిమితి ఉన్నప్పుడు, స్పీకర్లకు కూడా సహజంగానే కాలపరిమితి ఉంటుంది కదా! మరి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎందుకు దుమారం లేపారు ఈ విషయం మీద? అది ఆయనకు సంబంధించిన విషయం కాదు. ఒకవేళ గవర్నరు లేక రాష్ట్రపతి స్పందించినా అర్థం చేసుకోవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి నిశ్శబ్దంగా ఉన్నాడు. రాష్ట్రపతి భవనం కూడా నిశ్శబ్దంగానే ఉన్నది. మరి ఈ ధన్‌ఖఢ్ గారికి వచ్చిన సమస్య ఏమిటి? ఆయన ఎందుకు ఢమరుకం మోగించారు? రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, రాజకీయం చెయ్యవద్దు అని కోర్టు చెప్పటాన్ని రాజకీయ నేతలు సహించలేకపోతున్నారు. వారు నేరుగా బయటపడలేక, బయటపడితే అది మరో దుమారానికి దారితీస్తుంది. కాబట్టి, మరొకరి భుజం మీద తుపాకీ పెట్టి పేల్చటం లాంటిది ఇది. కర్ర విరగకూడదు, పాము చావ కూడదు! కానీ, కొడుతూనే ఉండాలి. మరి వీరు ఎందుకు తమ బాజాలను అరువు ఇస్తున్నారు. భవిషత్తు రాజకీయ ప్రయోజనం కోసం. ఏం సందేహం లేదు! జగదీప్ ధన్‌ఖఢ్ గనుక కోర్టులు కూడా కేసులు పరిష్కరించటంలో కాలయాపన చేస్తున్నవి కదా, మరి కేసులు పరిష్కరించే విషయంలో కాలపరిమితి ఎందుకు విధించటం లేదని అడిగినట్లయితే గొప్ప హీరో అయ్యేవాడు. కానీ, తనది కాని పనిని నెత్తిన వేసుకొని అభాసు పాలయ్యాడు. మరి అన్ని హద్దులూ దాటి కోర్టును దూషించిన నిషికాంత్ దుబే పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పులు అరాచకానికి దారితీస్తాయన్నాడు, కోర్టు మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నాడు. మరి ఆయన మీద ఏం చర్యలుండవా? అదే సామాన్య మనిషి అంటే కంటెంప్ట్ కింద కోర్టు కటకటాల వెనక్కి నెట్టదా? ఎంపీకి ఒక నిబంధన? ఎంపీని ఎన్నుకునే వారికి మరొక నిబంధనా? ఇదేనా చట్టం అందరికీ సమానం అంటే? దుబేని కోర్టు ఎందుకు ఉపేక్షిస్తుంది? ఇక తమిళనాడు గవర్నర్ విషయానికి వస్తే కోర్టు ఆయన్ని అభిశంసించక పోయినా తప్పుపట్టిన విషయం అందరికీ తెలుసు ఒక్క ఆయనకు తప్ప. ఆయన వ్యవహారశైలి 'మాల ఫైడ్' అని అనకపోయినా 'బోనఫైడ్' కాదూ అని కోర్టు స్పష్టంగా చెప్పింది. అయినా ఆయన పదవి నుంచి వైదొలగలేదు. కేంద్రంలో బీజేపీ పెద్దలు కూడా ఆయన్ని వైదొలగమని చెప్పలేదు. కనీసం రాష్ట్రపతి అన్నా ఆయన్ని పదవినుంచి తప్పుకోమని చెప్పాలి కదా! అదీ లేదు. ఈ పరిస్థితిలో సామాన్య మనిషికి రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారి పట్ల ఏం గౌరవం ఉంటుంది? రాజ్యాంగం పట్ల కూడా గౌరవం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది కదా! ఇవే ఈ వ్యాసం లేవనెత్తుతున్న కీలక ప్రశ్నలు. ఇవి కీలక ప్రశ్నలే కదా! కాదంటారా?

# పాతికేండ్లలో రెండు పరివర్తనలు




తెలంగాణ భూమి తన పరివర్తన కోసం 18వ శతాబ్ది ఆరంభం నుంచి 20వ శతాబ్ది చివరి వరకు మూడు శతాబ్దాల పాటు పాలకులతో అనేక సాయుధ సంఘర్షణలు సాగించింది. ఈ సుదీర్ఘ కాలంలో ప్రజల పోరాటాలు సర్వాయి పాపన్న నుంచి నక్సలైట్ పోరాటం దాకా పలు సందర్భాలలో కనిపించాయి. కొన్ని మధ్యయుగాల రాచరిక ఫ్యూడల్ వ్యవస్థలతో కాగా, మరికొన్ని స్వాతంత్ర్యానంతరం ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య దశలో. స్థానిక ఫ్యూడల్ వర్గాలతో పాటు అంతర్గత వలస పాలకులతో. ఈ 300 ఏండ్ల దశ నుంచి తెలంగాణ పరివర్తనా ఆరాటం 21వ శతాబ్ది ఆరంభంలో బీఆర్ఎస్ స్థాపనతో నిరాయుధ శాంతియుత ఉద్యమ దశలోకి పరివర్తన చెందింది. 2014లో లక్ష్యాన్ని సాధించింది. గత పాతికేండ్లలో ఇది మొదటి పరివర్తన కాగా, స్వరాష్ట్ర సాధన తర్వాత నుంచి తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను తీర్చిదిద్దుకునే రెండవ పరివర్తనా దశలోకి ప్రవేశించింది. స్వల్పకాలంలోనే అనేక విజయాలు సాధించింది. గత పాతికేండ్ల ఈ రెండు పరివర్తనల నాయకత్వం కేసీఆర్ ఆధ్వర్యాన బీఆర్ఎస్‌దే. ఆ విధంగా గత కాలపు మూడు వందల సంవత్సరాల అనిశ్చిత దశ తిరుగులేని విధంగా ముగిసిపోయి, తెలంగాణ కోరుకున్న ఒక కొత్త దశ ఆరంభమైంది. తెలంగాణ పరివర్తనకు ఆ విధమైన నాయకత్వం వహించిన బీఆర్ఎస్ పార్టీ తన రజతోత్సవాన్ని (2001-25) ఈ నెల 27న ఈ గడ్డకు చారిత్రక కేంద్రమైన వరంగల్లులో జరుపుకోనున్నది. ఆ వివరాలలోకి వెళ్లటానికి ముందు, గతం గురించి కొంత క్లుప్తంగానైనా చెప్పుకోవటం అవసరం. దక్కన్ పీఠభూమిలో భాగమైన తెలంగాణ వర్షాభావాలు, రాతి నేలలు, కొన్ని ప్రాంతాలలో అడవులు, రెండు పెద్ద నదులున్నా అభివృద్ధి కాని సాగునీటి వనరులు, చెరువులూ బావుల కింద పరిమిత వ్యవసాయం వంటి సమస్యలు ఒకవైపు ఉండగా, స్థానిక ప్రభువులు, ఫ్యూడల్ వర్గాలు, బయటినుంచి వచ్చి చేరిన వ్యాపార బృందాలు మరొకవైపు మోహరించి తరతరాలుగా దోపిడీకి గురైంది. ఇందుకు వ్యతిరేకంగా, ప్రత్యామ్నాయ వ్యవస్థల నిర్మాణం కోసం సర్దార్ పాపన్న నుంచి రైతాంగ సాయుధ పోరాటం వరకు అనేక ఘర్షణలు దేశ స్వాతంత్ర్య కాలంవరకు సాగాయి. స్వాతంత్ర్యంతో ముగిసిపోవలసిన ఆ పీడన, స్థానిక భూస్వామ్య దోపిడీతో పాటు సీమాంధ్ర ధనిక వర్గాల అంతర్గత వలస పాలనగా కొనసాగి, ఆ కారణంగా ఒకవైపు ప్రత్యేక రాష్ట్ర ఆందోళనలు, మరొకవైపు నక్సలైట్ పోరాటాల వంటి మార్గాలలో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటనలను ఎదుర్కొన్నది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలం పాటు సామాన్యుల నిరసనలు, ప్రతిఘటనల సంప్రదాయం ఉన్నందువల్లనే తొలిదశల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలలో హింస చోటుచేసుకున్నది. రెండవ వైపు నుంచి సీమాంధ్ర ధనిక పాలకులకు తెలంగాణపై పట్టు పోరాదు గనుక, వారి మోచేతి నీళ్లు తాగి బతుకుతుండిన ఇక్కడి కాంప్రడార్ క్లాస్‌కు ఎంగిలి మెతుకులు కావాలి గనుక, ఇరువురు కలిసి ఉద్యమకారులపై అంతకు అనేక రెట్ల హింసకు పాల్పడ్డారు. నక్సలైట్ ఉద్యమం విషయానికి వస్తే, అందులోని విప్లవ సిద్ధాంతం మాట ఎట్లున్నా, ప్రధానంగా వందల ఏండ్ల ఫ్యూడల్ పీడన పట్ల, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అంతర్గత వలస దోపిడీ పట్ల ధిక్కారంతోనే ఇక్కడి ప్రజలు నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. తొలి దశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల వలెనే ఇది కూడా తీవ్ర అణచివేతకు గురైంది. రెండింటిని అణచివేసిందీ అవే శక్తులు. 18వ శతాబ్దం మొదట సర్వాయి పాపన్నతో ఆరంభమైన ఈ ప్రతిఘటనలు, అణచివేతల చరిత్ర ఆ విధంగా 20వ శతాబ్ది చివరివరకు కొనసాగింది. ఈ విధమైన 300 సంవత్సరాల ఎడతెగని చరిత్ర కారణంగానే తెలంగాణ పేరు ప్రపంచవ్యాప్తంగా వివిధ అధ్యయనాలలో నమోదైంది. తెలంగాణ అనే పేరు వినని అకడమీషియన్ అంటూ బహుశా ఎవరూ ఉండరు. ఆ విధంగా మూడు శతాబ్దాల పాటు కల్లోల పథంలో సాగివచ్చిన తెలంగాణ, 20వ శతాబ్దపు చివరి 10 సంవత్సరాలలోకి (సుమారు 1990 తర్వాత నుంచి) ప్రవేశించినప్పటి నుంచి ఒక సంధి దశను చూసింది. మౌలికంగా సమస్యలు, స్వరాష్ట్ర ఆకాంక్ష వెనుకటి వలెనే ఉన్నాయి. 1970ల నాటి ఉద్యమం మందగించింది. నక్సలైట్ ఉద్యమం బాగా బలహీనపడసాగింది. వెనుకబడిన వర్గాలను, పేదలను తగినంత ఆకర్షించిన ఎన్టీఆర్, చంద్రబాబు కుయుక్తుల వల్ల అధికారంతో పాటు ప్రాణాన్ని సైతం కోల్పోవటం, చంద్రబాబు పాలన తెలంగాణకు మరింత హానికరంగా పరిణమించటంతో ఇక్కడి సమస్యలు, ప్రయోజనాల దృక్కోణం నుంచి తిరిగి పెద్ద శూన్యం ఏర్పడటం మొదలైంది. ఈ వివిధ పరిస్థితుల మధ్య, 21వ శతాబ్ది సమీపిస్తున్నకొద్దీ స్వరాష్ట్ర సాధన తప్పనిరి అనే మాట నెమ్మదిగా తిరిగి వినరావటం మొదలైంది. క్షేత్రస్థాయిలో గమనించినపుడు, 1969-71 కాలం లో ఉండిన చదువులు, ఉద్యోగాలు, అభివృద్ధి సమస్యలు మరింతగా పెరిగాయి. నీటి సమస్య మరీ ఎక్కువైంది. గత ఉద్యమాల కాలంలో సాగునీటి సమస్య ఉండినప్పటికీ, జనాభా పెరుగుదల వల్ల మరింత భూమి సాగు చేయవలసి రావటం, చెరువులూ బావులు వట్టిపోతుండటం, బోర్లకు కరెంటు కొరత, ప్రభుత్వ సహకారం అరకొర కావటం, పెట్టుబడుల లేమి, అప్పుల భారం, మార్కెటింగ్ మోసాలు, అందుబాటుకు రాని విత్తనాలూ ఎరువులు, మరొకవైపు కుటుంబ సభ్యుల మధ్య భూమి పంపిణీతో పొలాలు ముక్కచెక్కలు కావటం, వాటి అమ్మకాలు, వలసల వంటివి గతం కన్న తీవ్ర సమస్యలయ్యాయి. రైతులు, పేద ల ఆత్మహత్యలు పెరిగాయి. భూమిపై వ్యవసా యంపై, వనరులపై ఒత్తిడి పెరిగింది. వీటి మూ లంగానే యువకులు నక్సలిజం వైపు మళ్లగా, 1990 ప్రాంతం వచ్చేసరికి సీమాంధ్ర పాలకుల తో పాటు వారితో కుమ్మక్కయిన తెలంగాణ ధనిక వర్గాలు కలిసి 20 ఏండ్లలో (1970-90) వేలా ది మంది యువతీ యువకుల ప్రాణాలు తీశారు. ఆ విధంగా 1990లు ఒక శూన్యరూపంలో ఆవిష్కృతమవుతుండగా, సరిగా ఆ సరికొత్త దశకు సరిపోగల ఆ శూన్యాన్ని పూరించగల వ్యూహాన్ని, ఉద్యమ కార్యాచరణ మార్గాన్ని రూపొందించిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు. లక్ష్యం, ఫిలాసఫీ ఇదివరకటివే. ఆ లక్ష్యసాధనకు తగినవని ఆయన భావించిన వ్యూహం, ఆచరణ మార్గం మాత్రం భిన్నమైనవి. ఆ మేరకు కేసీఆర్ చేసిందేమిటి? ఒకటి, లక్ష్యం అదే అయిన స్థితిలో ఈ సరికొత్త దశ ఏమిటి? ఈ దశలో వివిధ పరిస్థితులు, సామాజిక తరగతులు, వాటి ఆకాంక్షలు, ఉద్యమ సన్నద్ధతలు, ప్రత్యర్థుల తీరుతెన్నులు ఏ విధంగా ఉన్నాయి? వీటన్నింటి మధ్య నుంచి ప్రయాణం, లక్ష్యాన్ని చేరుకోవటానికి తగిన వ్యూహం ఏ విధంగా ఉండాలి? ఆ వ్యూహానికి సరిపోగల ఆచరణ మార్గమేమిటి? అన్నవి తన ఆలోచనలు, ఇతరులతో చర్చల ద్వారా రూపొందించుకోవటం. అందుకు ప్రయాణ గమనంలో, అనుభవాలను బట్టి, అవసరమైన సవరణలు చేసుకోవటం ఇదీ కేసీఆర్ చేసిన పని. ఆ క్రమంలో ఇక చివరిదాకా ఎట్టి పరిస్థితులలో రాజీ పడకపోవటం. ప్రజలకు పూర్తి విశ్వాసాన్ని కలిగించి తన వెంట నిలుపుకోవటం. 2001లో పార్టీ స్థాపన నాటికే తన వద్ద ఈ వ్యూహాలు సిద్ధంగా ఉండటం వల్ల ఆ మేరకు ఆచరణలు కూడా స్థూలంగా కనిపించటం మొదలైంది. ఆ విధంగా చూస్తూ చూస్తుండగానే ఆయన వెంట వివిధ ప్రజావర్గాలు చేరసాగాయి. ఆ పరిణామానికి తెలంగాణ వ్యతిరేకుల వైపు నుంచి ప్రతిక్రియలు వెంటనే మొదలుకావటమే కేసీఆర్ వ్యూహం, ఆచరణ సరైనవనేందుకు రుజువుగా నిలిచాయి. దెబ్బతీసేందుకు ప్రత్యర్థి శక్తులు ప్రయత్నించిన కొద్దీ ఉద్యమానికి, కేసీఆర్‌కు ప్రజల మద్దతు వేగంగా పెరగటం కనిపించింది. మొత్తమ్మీద ప్రస్తుత చర్చ సందర్భంగా గుర్తించవలసిన విషయం ఏమంటే, తెలంగాణ ప్రజల 300 ఏండ్ల ఆరాటం అప్పటి పోరాటాల సుదీర్ఘ దశను దాటివచ్చి, బీఆర్ఎస్ స్థాపనతో మొదలైన ఒక కొత్త పరివర్తనా దశలోకి ప్రవేశించింది. ఆ పని విజయవంతంగా జరిగింది. కేసీఆర్ నాయకత్వాన అది మొదటి పరివర్తనా దశ (2001-14). పైన అనుకున్నట్టు తెలంగాణ ప్రజల బాధలు, గాథలు ఆకాంక్షలు అవే. కానీ, లక్ష్యాన్ని చేరేందుకు అనుసరించే మార్గం భిన్నమైనది. ఆ అర్థంలో దానిని పరివర్తన అంటున్నాము. ఈ దశలో జరగవలసింది స్వరాష్ట్రమనే లక్ష్యాన్ని చేరటం. ఆ పరివర్తనను చేరుకున్న తర్వాత, పరిపాలన ఇక్కడి వారి అధీనంలోకి వస్తుంది గనుక, ఈ నేల, ఈ ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు తగినవిధంగా ముందుకు వెళ్లటమనే రెండవ పరివర్తన దశ వస్తుంది. ఇందులో మొదటి పరివర్తన 2001లో మొదలై 2014 వరకు ఏ విధంగా జరిగిందో తెలిసిందే. ఇక రెండవ పరివర్తన కూడా పదేండ్ల కాలంలో కొంతమేరకు ఘనంగా, అనూహ్యంగా, కొంతమేరకు సంతృప్తికరంగా జరిగి, కొంతమేర ఇంకా మిగిలి ఉంది. తెలంగాణ ఈ రెండవ పరివర్తనలోకి తిరుగులేని విధంగా ప్రవేశించిందన్నది మాత్రం నిర్వివాదాంశం. ఈ రోజు 2014 కన్న ముందటి తెలంగాణతో ప్రస్తుత స్థితిగతులను పోల్చిచూసినట్టయితే ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా గణనీయమైన మార్పులు కనిపిస్తాయి. అవన్నీ పలు స్వతంత్ర సంస్థల రికార్డులలో నమోదైనవే అయినందున ఇక్కడ తిరిగి రాయటం లేదు. ఈ విధమైన రెండవ పరివర్తనను మరింత ముందుకు తీసుకుపోయేందుకు వీలుగా పార్టీని, సమాజాన్ని సన్నద్ధం చేసే మహత్తర కార్యక్రమం వరంగల్ సభతో మొదలుకానున్నది. ఆ పని చేయగలది ఈ గడ్డ కోసం, ఈ గడ్డపై పుట్టి, ఈ గడ్డకు అంకితమైన బీఆర్ఎస్ మాత్రమే. అది తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ.

## జాగ్రత్త.. వడదెబ్బతో ఒకేరోజు 9 మంది మృతి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిన్న ఒక్కరోజే వడదెబ్బతో 9 మంది మృతి ఖమ్మం, కరీంనగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు, ఉమ్మడి ఆదిలాబాద్‌లో ముగ్గురు, వరంగల్‌లో ముగ్గురు మృతి ఎండలు పెరిగిన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్న అధికారులు

## తెలంగాణ లో మూడు రోజులు భగభగ..




హైదరాబాద్: తెలంగాణ నేటి నుంచి 3రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో టెంపరేచర్ 45 డిగ్రీలను టచ్ చేస్తుందని పేర్కొన్నారు. మిగతా జిల్లాల్లో 42-44 డిగ్రీలు, హైదరాబాద్ నగరంలో 41-42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకావొచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్నం పూట అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని, తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని సూచించారు.

## యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో తెలుగు తెజాలు...




హైదరాబాద్: 2024 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) అభ్యర్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 1,009 మంది ఎంపికైన ఈ పరీక్షలో తెలుగు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. బన్నా వెంకటేశ్‌కు 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38 ర్యాంకు, రావుల జయసింహారెడ్డి 46 ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డి 62 ర్యాంకు, సాయి చైతన్య జాదవ్ 68 ర్యాంకు, ఎన్ చేతనరెడ్డి 110 ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డి 119 ర్యాంకు, చల్లా పవన్ కల్యాణ్ 146 ర్యాంకు, ఎన్.శ్రీకాంత్ రెడ్డి 151 ర్యాంకు, నెల్లూరు సాయితేజ 154 ర్యాంకు, కొలిపాక శ్రీకృష్ణసాయి 190 ర్యాంకు సాధించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన ఈ ర్యాంకర్లు, వివిధ నేపథ్యాల నుంచి వచ్చినప్పటికీ, కఠినమైన పరీక్షలో విజయం సాధించి, సివిల్ సర్వీసెస్‌లో చేరడం ద్వారా యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వీరి విజయాలు, పట్టుదల, కఠోర శ్రమ, ప్రణాళికాబద్ధమైన చదువును ప్రతిబింబిస్తాయి.

## మియాపూర్ లో దారుణం

### మద్యం మత్తులో భార్య, అత్త పై కత్తితో దాడి చేసిన అల్లుడు....

శేరిలింగంపల్లి: మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనప్రియ నగర్ లో నివాసం ఉంటున్న దేవి మహేష్ దంపతులు, శ్రీదేవిని ప్రేమ వివాహం చేసుకొని క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తున్న మహేష్ గత కొంతకాలంగా తరచూ గొడవ పడుతుండడంతో మహేష్ ,శ్రీదేవి దంపతులు నిన్న రాత్రి భార్య శ్రీదేవి తోపాటు అత్తపై కత్తితో దాడి కి పాల్పడ్డాడు, మహేష్ దాడిలో గాయాల పాలైన ఇద్దరిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం భార్య శ్రీదేవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శ్రీదేవి తల్లి మెడపై తీవ్ర గాయాలు కావడంతో ఐసీయూలో ఎద్దులు చికిత్స చేస్తున్నారు,మియాపూర్ పోలీస్ వారుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతుపై కాంగ్రెస్ కక్ష

కాంగ్రెస్ పాలనలో రైతులు చావలేక బతుకుతున్నారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారి పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. అటు రైతు భరోసా అందక, ఇటు రుణమాఫీ కాక సాగు చేసేందుకు ఇక్కట్లు పడుతూనే ఉన్నారు. ఇదిలా ఉంటే సాగుకు నీళ్లు అందకపోవడంతో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వేసిన పంటను కాపాడుకునేందుకు నిన్నటివరకు భగీరథ ప్రయత్నం చేశారు. అయితే, రాత్రనక, పగలనక చెమట చిందించి పండించిన పంటను అమ్ముకునేందుకు ఇప్పుడు ఆపసోపాలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పంటల సాగు, నీటి నిర్వహణలో సరైన ప్రణాళిక లేకపోవడంతో ఈ ఏడాది యాసంగిలో గతం కంటే చాలా తక్కువగా పంటలు సాగయ్యాయి. వరి విస్తీర్ణం చాలావరకు తగ్గింది. వ్యవసాయశాఖ అంచనా ప్రకారం% 56 లక్షల ఎకరాల్లోనే వరి సాగైంది. అందులోనూ నాట్లేసిన తర్వాత నీళ్లు అందక చాలామటుకు పొలాలు ఎండిపోయాయి. ఇప్పుడు ఆ వచ్చిన కొంత దిగుబడిని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేకపోతున్నది. ఈ రబీలో 137 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అయితే అందులో సగం వరకు అంటే 70 లక్షల టన్నులే కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదిలోనే రైతులను నిండా ముంచింది. కొనుగోలు చేసే ఆ కొంత ధాన్యాన్ని సేకరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రణాళికలు రచించిన వ్యవసాయ శాఖ.. ఇప్పటివరకు వందల్లోనే కేంద్రాలను ప్రారంభించడం విడ్డూరం. ఇదే అదనుగా దళారులు అందినకాడికి రైతన్నలను దోచుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఉదాహరణకు నల్గొండ జిల్లాలోని రైతన్నలను రైస్ మిల్లుల యాజమాన్యాలు నిలువు దోపిడీ చేస్తున్నాయి. వాస్తవానికి క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2,300 మద్దతు ధర కేంద్రం ప్రకటించింది. అయితే, ఈ ధర ఏ ఒక్క రైతుకు కూడా దక్కడం లేదు. ఇటీవల కురిసిన నాలుగు చినుకులను సాకుగా చూపుతూ దళారులు, మిల్లర్లు రైతులకు మద్దతు ధర రాకుండా ఎగనామం పెడుతున్నారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతన్నలు దిక్కులేక దళారుల చేతుల్లో చిక్కి మోసపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ క్వింటాలు వరి ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని వాగ్దానం చేసింది. వానకాలం పంట కొనుగోలు సమయంలో ఈ హామీని కాంగ్రెస్ సర్కార్ తూతూ మంత్రంగా అమలుచేసి చేతులు దులుపుకొన్నది. ఇప్పుడైతే ఏకంగా బోనస్ మాటనే ఎత్తడం లేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, వడ్లు కొనుగోలు చేస్తే బోనస్ చెల్లించాల్సి వస్తుందేమోనని ప్రభుత్వం జంకుతున్నది. రైతులు ఈ దుస్థితికి చేరడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే. సాగునీటి నిర్వహణపై రేవంత్ ప్రభుత్వానికి కనీస అవగాహన లేదు. కేవలం కేసీఆర్‌పై అక్కసు తో రైతులపై రేవంత్ కక్షగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి, పంటలను పండబెట్టారు. కాళేశ్వరం సహా రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌ను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసింది. రైతులతో ఓ దిక్కు ప్రభుత్వం పరాచికాలాడుతుం టే ఇంకోదిక్కు ప్రకృతి కూడా వారిపై పగబట్టింది. అకా ల వర్షాలు, వడగండ్ల కారణంగా రైతులకు కన్నీళ్లే మిగిలాయి. అకాల వర్షానికి వడ్ల రాశులు తడిసిపోవడంతో ఖమ్మం జిల్లా కల్లూరు మండలానికి చెందిన రైతు దంపతుల కన్నీటి రోదన అందర్నీ కలచివేసింది. నా నియోజకవర్గమైన జనగామ, సిద్దిపేట సహా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అకాల వర్షం కారణంగా ఒక్క గింజ కూడా మిగలకుండా వడ్లు రాలిపోయాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కనీసం వరి గడ్డి కూడా పనికి రాకుండా పోయింది. రాష్ట్రంలోని రైతన్నలు రాజులవుతున్న దశలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అంతే అప్పటి నుంచి రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. అట్లా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు దెబ్బ మీద దెబ్బ తాకుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలో కర్షకులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్నది. కేంద్రం నిర్ణయించిన క్వింటాల్‌కు రూ.2,300 మద్దతు ధరతో పాటు రూ.500 చొప్పున బోనస్ చెల్లించి రైతులకు అండగా నిలవాలి.

# ఇంటర్ ఫలితాలు విడుదల..

హైదరాబాద్: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంటర్ ఫస్ట్ (1వ సంవత్సరం)..సెకండ్ ఈయర్ (2వ సంవత్సరం) ఫలితాలను ( డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్‌లో 66.89 శాతం, సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని.. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఇంటర్ బోర్డు వారం గడువు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, ఇంటర్ మొదటి , రెండవ సంవత్సరానికి మొత్తం 9,97,012 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలు విడుదల చేసిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ఇంటర్ ఫలితాలకోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక నమస్కాలు తెలియజేశారు. ఇంటర్ మొదటి , రెండవ సంవత్సరానికి మొత్తం విద్యార్థులు 9,97,012 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఇంటర్ ఫస్టియర్‌లో 66.89 శాతం ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఇంటర్ ఫలితాల్లో గత ఏడాది కంటే పాస్ పర్సంటేజ్ పెరిగిందన్నారు. ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పై చేయి అని అన్నారు. ఇంటర్ ఫస్టియర్‌లో బాలికలు 73 శాతం ఉత్తీర్ణత శాతం సాధించగా.. ఇంటర్ సెకండియర్‌లో 77.73 శాతం బాలికలు పాస్ అయ్యారని భట్టి విక్రమార్క వెల్లడించారు..




# క్యాన్సర్ బాధితురాలికి..

### రూ. 10లక్షల నగదు సాయం అందించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి: సదాశివపేటకు చెందిన ఆమని అనే మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించిన జగ్గారెడ్డి చికిత్స కోసం ఇప్పటి వరకు రూ. 7లక్షల అప్పులు చేశానన్న బాధితురాలు భర్త చనిపోయాడని, ఇద్దరు ఆడపిల్లలతో దయనీయ జీవితం గడుపుతున్నానని విలపించిన ఆమని ఈ నరకం భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని



అనుకున్నానని, పిల్లల కోసం బతుకుతున్నానని చెప్పిన ఆమని .తక్షణమే రూ. 10లక్షలు అందించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించాలని తీసుకున్న నిర్ణయం మంచిదని జగ్గారెడ్డి అన్నారు. తనకు సాయం చేసి, వీడియోలు, ఫోటోలు తీయించుకునే అలవాటు లేదన్నారు. కానీ ఈ సమస్య పది మంది దృష్టికి రావాలని మీడియా దృష్టి కి తీసుకు వచ్చా నన్నారు. పేదలకు ఇలాంటి రోగాలు వస్తే.. కనీసం చికిత్స చేయించుకోవడానికి.. పైసలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.





ఇలాంటి నిరుపేద క్యాన్సర్ బాధితులకు అండగా నిలిచేందుకు దాతలందరూ ముందుకు రావాలి క్యాన్సర్ బాధితులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు ,.ట్రీట్ మెంట్ కోసం నిరుపేద క్యాన్సర్ బాధితులు పడుతున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతా అని భరోసా

# బొమ్మ హెలికాప్టర్ ఎగరడం లేదని అమ్మిన షాప్ యజమానిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలుడు,

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో ఉండే తన అమ్మమ్మ ఇంటి వద్ద జరిగే ఒక జాతరకు తాతతో కలిసి వెళ్లిన వినయ్ రెడ్డి (10) అనే బాలుడు, జాతరలో రూ.300 పెట్టి ఒక బొమ్మ హెలికాప్టర్ కొన్నాడు. అది ఎగరకపోవడంతో రెండోసారి వెళ్లి ఆ హెలికాప్టర్‌ను ఇచ్చి వేరే బొమ్మ తెచ్చుకున్నాడు.. అది




ఎగరకపోవడంతో మూడోసారి మళ్లీ వెళ్లగా యజమాని వేరేది ఇచ్చాడు, ఆ హెలికాప్టర్ కూడా ఎగరకపోవడంతో బొమ్మను వాపస్ ఇవ్వడానికి వెళ్లగా, షాప్ యజమాని బొమ్మను తీసుకోకుండా బాలుడిపై కోప్పడ్డాడు.. దీంతో షాప్ యజమాని తనను మోసం చేశాడని బాలుడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు, బాలుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ జాతరకు ఒక కానిస్టేబుల్‌ను పంపగా, అప్పటికే షాప్ యజమాని జాతర నుండి వెళ్ళిపోయాడు.. దీంతో బాలుడి తాతను పిలిచి, బాలుడిని సముదాయించి ఇంటికి పంపించారు




# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు..

### ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో 468/470

### ఇంటర్ సెకండ్ ఇయర్ లో 994/1000 మార్కులు

### విద్యార్థులను అభినందించిన ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థలు

శేరిలింగంపల్లి: నేడు విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారు. అద్భుతమైన ఫలితాలతో నెంబర్ 1 స్థానంలో నిలిచారు. ఎంపీసీ లో ఫస్ట్ ఇయర్ లో 470 మార్కులకు గాను 468 మార్కులను ఆరుగురు విద్యార్థులు సాధించారు. 468 మార్కులతో లక్ష్మి ప్రసాద్, పి అశ్రీత, రక్షిత, శృతి, సహస్ర, స్నిగ్ధతో పలువురు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులతో శ్రీనిత, 437 మార్కులతో మధురిమా సత్తా చాటారు. ఏం ఈ సి లో 500కు గాను 496 మార్కులతో వికాస్ కుమార్, సిఇసి లో 500కు 491 మార్కులతో రాశి కుమారి అగ్రస్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో బైపీసీలో 1000 మార్కులకు గాను 994 మార్కులతో ఏ వైశాలి, ఎంపీసీ లో 1000 మార్కులకు గాను 993 మార్కులతో హర్షిని, ప్రజ్వలిత రెడ్డి, పి. మృదుల మొదటి స్థానం లో నిలిచారు. ఎం ఇ సి లో 1000 మార్కులకు గాను 983 మర్క్స్ తో మనీషా సిర్వి, లో 1000 మార్కులకు గాను 981తో తబస్సుబు మొదటి స్థానం ను సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రరణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ప్రోత్సాహమువలన ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయి అని ఎస్సా ర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల ప్రతినిధులు తెలిపారు.



## ఇతర ప్రాంతాల నుండీ ఎట్టి పరిస్థితుల్లో

# జిల్లాలోకి గంజాయి రాకూడదు

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ

జిల్లా ఎస్పీ ఆదేశాలతో ...నార్కోటిక్స్ పసి గట్టడంలో

శిక్షణ పొందిన జాగిలంతో స్థానికంగా రైళ్లలో విస్తృత తనిఖీలు

రైలు బోగీలు, అనుమానాస్పదుల, వారి లగేజీలను క్షుణ్ణంగా చెకింగులు



అనంతపురం క్రైం : ఇతర ప్రాంతాల నుండీ ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలోకి గంజాయి రాకూడదని... అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం త్రీటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్ స్థానిక రైల్వేస్టేషన్లో ఈరోజు తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా అనంతపురంలో పోలీసులు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో సుశిక్షణ పొందిన షైనీ జాగిలం ద్వారా జిల్లా కేంద్రం గుండా వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఒడిస్సాలోని భువనేశ్వర్ నుండీ బెంగుళూరుకు అనంతపురం మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్ ప్రెస్ రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను షైనీ జాగిలం ద్వారా తనిఖీ చేశారు.

## ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయని చరిత్ర వైసీపీది

వారు ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు

వైసీపీపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

ఇచ్చిన మాటల ప్రకారం 16,346పోస్టులు భర్తీ చేస్తున్నారు

మంత్రి నారా లోకేష్ కు విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపిన దగ్గుపాటి




అనంతపురం అర్బన్ : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ప్రభుత్వం మోగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం రోజున నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన గిఫ్ట్ ఇది అని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఆరేళ్లు ఉపాధ్యాయ పోస్టులు ఎప్పటికైనా సాధించాలనే కలతో ఎంతో మంది నిరుద్యోగులు వేచి చూశారని, కానీ నోటిఫికేషన్లు విడుదల కాక నిరాశతో గడిపారన్నారు. ఎంతో మంది కోచింగుల కోసం ఉద్యోగాలు లేక తల్లిదండ్రులకు భారంగా ఉండలేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు వరంలా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకం 16,346పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఇదే ప్రాంతంలో నిరసనలు, ధర్నాలు చేపట్టామని, కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పైగా వారిపై కేసులు పెట్టించే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పుడు నిరుద్యోగులకు కలల సాకారం చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేయాల్సిందిపోయి వైసీపీ నాయకులు ఇంకా సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నారని దగ్గుపాటి ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నిరుద్యోగుల ఇబ్బందులను నేరుగా చూశారని అప్పటి నుంచే ఒక కచ్చితమైన ప్రణాళికతో ఉన్నారన్నారు. భవిష్యత్ లో 25లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పని చేస్తున్నారని ఇప్పటికే రాష్ట్రానికి అనేక పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. భవిష్యత్ లో యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## కనీస మద్దతు ధరకు

## రాగులు కొనుగోలు రేపటినుండి ప్రారంభం

రేపటి నుంచి అన్ని మండలాల రైతు సేవ కేంద్రాల వద్ద

జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, : శ్రీ సత్య సాయి జిల్లా లో రబీ సీజన్ నందు రాగి పంటను సాగు చేసిన రైతులు వద్ద నుండి ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధర అనగా క్వింటాలకు రూ.4290/- (అక్షరాలా నాలుగు వేల రెండు వందల తొంభై రూపాయాలు) మద్దతు ధరను చెల్లించి రేపటినుండి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేపట్టనున్నట్లు సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు జిల్లాలో రాగి సాగు చేసిన అన్ని రైతు సేవా కేంద్రాల నందు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు ప్రారంభించింది. ఈ రబీ సీజన్లో రాగి పంటను ఈ క్రాప్ లో నమోదు చేసుకుని ప్రభుత్వానికి పంటను అమ్మదలుచుకున్న రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకొనవలెనని తెలియ చేయడమైనది. అంతే కాకుండా ప్రభుత్వం వారు పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతులకు గోనె సంచులు, లోడింగ్ చార్జీలు మరియు రవాణా చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఇప్పటికే రాగి పంట కోతలు పూర్తిచేసుకుని సిద్ధంచేసుకుని ఉన్న రైతులందరూ ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొని తక్కువ ధరకు రాగి పంటను అమ్మి నష్టపోకుండా కనీస మద్దతు ధరను పొంద వలెనని పై ప్రకటనలో జాయింట్ కలెక్టర్ తెలిపారు

# అధైర్య పడకండి అండగా ఉంటాం

అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలను

పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి : టిడిపి కార్యకర్తల క్షేమమే తన ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.అనారోగ్య కారణాల వల్ల అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుక్కపట్నం మండలం రాసింపల్లి చెందిన వీరభద్ర ,భాస్కర్ నాయక్ లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం ప్రత్యేకంగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఉపాధి హామీ కూలి పనులకు వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురై కాలు విరిగి అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం పొందుతున్న వీరభద్ర భాస్కర్ నాయక్ లను ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వరరావు తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడున్న వైద్యాధికారులకు మాజీ మంత్రి పల్లె సూచించారు. త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితాన్ని పొందాలని పేర్కొన్నారు. ఏ ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మాజీ మంత్రి వెంట స్థానిక టిడిపి నాయకులు వెంకటరాముడు ,నరేష్ , స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు,అనంతరం అనంతపురం బస్టాండ్ సమీపంలోని కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్లమడ మండలం వెళ్ళమద్ది కి చెందిన లక్ష్మన్న భార్య సరోజమ్మ కాలు ఆపరేషన్ చేయించుకోవడంతో ఆమెను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడున్న వైద్యులకు సూచించారు. లక్ష్మన్న భార్య సరోజమ్మ త్వరగా కోలుకుని ఆరోగ్యకరంగా జీవితం గడపాలని కోరారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి తో పాటు ఆసుపత్రి నిర్వాహకులు అభిషేక్, వెళ్ళమద్ది లక్ష్మన్న ,స్థానిక టిడిపి నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలి

ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం, : ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం ద్వారా అందే వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని, ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని తహసీల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు, విలేజ్ సర్వేయర్లు సంబంధిత అధికారులకు ఐవిఆర్ఎస్ కు సంబంధించి కౌన్సిలింగ్ మరియు అవగాహన కార్యక్రమంలో పాల్గొని వారికి జిల్లా కలెక్టర్ దిశ, నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ సర్వీసులు, పథకాలకు సంబంధించి ప్రజల నుండి వారి అభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్ ద్వారా గత మూడు నెలలుగా సర్వే చేయడం జరుగుతున్నదని, ఐవిఆర్ఎస్ సర్వేలో భూ సర్వే నిమిత్తం రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారా.. ఈ సేవకు సంబంధించి నిర్ణయించిన రుసుము కంటే రైతుల నుండి ఎక్కువ రుసుము వసూలు చేశారా! క్షేత్రస్థాయి పర్యటన చేసి మీరు నిర్ణయాలు తీసుకుంటున్నారా! ఇలాంటి ప్రశ్నలను భూ సమస్యకు సంబంధించి ప్రజలను అడగడం జరుగుతూ ఉంటుందని, అందులో మన జిల్లాలో కళ్యాణదుర్గం డివిజన్ లో 37 మంది, అనంతపురంలో డివిజన్ 30 మంది, గుంతకల్లు డివిజన్14 మంది విలేజ్ సర్వేయర్లపై నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. ఇలా కొంతమంది ఒక్క విలేజ్ సర్వేపై చాలా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు.సివిల్ సప్లై సంబంధించి దాదాపు 17 నెగిటివ్ ఫీడ్ బ్యాక్ లు రావడం జరిగిందని, ఎవరైతే ఎండియులు కార్డుదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేసిన ఎండియులపై చర్యలు తీసుకోవాలని, అలాగే జాబ్ చార్ట్ ప్రకారం ప్రతి నెల అన్ని ఎండియులలో విచారణలు నిర్వహించాలని, ఐవిఆర్ఎస్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ద్వారా వచ్చినటువంటి ప్రాంతానికి వెళ్లి ఎంక్వైరీ చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లను ఆదేశించారు.ఈకేవైసీకి సంబంధించి 1 లక్ష 39 వేల యూనిట్లు పెండింగ్లో ఉన్నాయో వాటిని ఈనెలాఖరు నాటికి పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్దిదారునితో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతున్నదని, కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, సర్వే ఏడి రూప్ల నాయక్,

# ఆరోగ్య సమాజమే ప్రధాన లక్ష్యం

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ముగిసిన జిల్లా స్థాయి

పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ టి.ఎస్.చేతన్




పుట్టపర్తి, : ఆరోగ్యమైన పిల్లలతో ఆరోగ్యమైన సమాజం నిర్మించడమే పోషణ అభియాన్ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. మంగళవారం ఉదయం పుట్టపర్తిలోని సాయిఆరామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ పోషణ ఆహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పోషక వారోత్సవాలు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్వాడ పోషకాహార పక్షోత్సవాలు - 2019లో భారత ప్రభుత్వం ద్వారా ప్రారంభించినట్లు తెలిపారు. దేశమంతటా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడియస్ శాఖ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 15 రోజులపాటు ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. పోషణ్ పఖ్వాడా 2025 అనేది మహిళలు మరియు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్ ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకెళ్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వంలోని దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలతో పాటు సమాజాన్ని చైతన్య పరిచే దిశగా పలు అంశాలపై కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 7న పోషణ్ పక్వాడ వేడుకల నిర్వహణలో ముఖ్యంగా జీవితంలో మొదటి 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట అనే విషయం గురించి ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సూత్రాలను పాటించాల్సి ఉందని అలాగే ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. గర్భస్థ దశ (270 రోజులు నుండి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల వరకు (365-365) ప్రత్యేక పోషహార సంరక్షణ గురించి అవగాహన కలిగి ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గర్భం దాల్చిన మొదటి రోజు నుండే ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారంగర్భధారణ తీసుకోవాల్సిన అవసరముంటుంది అన్నారు. అదే సమయంలో 4 సార్లకు తక్కువ కాకుండా ఆసుపత్రికి వెళ్ళి వైద్య పరీక్షలు తప్పనిసరిగాచేయించుకోవాలని తెలిపారు. అలాగేవైద్యుల సూచన మేరకు టీటీ ఇంజెక్షన్వేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేలా నిర్ణయం తీసుకోవాలని బిడ్డ పుట్టిన వెంటనే 1 గంటలోపు తల్లిపాలు (ముర్రు పాల తో పాటు 0 డోస్ వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. పుట్టిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు ప్రతి నెల ఎత్తు మరియు బరువులను తీయించాలని, 3 నుండి 5 సంవత్సరాల వరకు 5 నెలలకు ఒకసారి ఎత్తు మరియు బరువులనుపరీక్షించుకోవాలన్నారు. సరైన మంచి పోషకాహారము, పరిశుభ్రమైన ఆహారం ద్వారా పిల్లలలో పోషకాహార లోపంను నివారించవచ్చునని కలెక్టర్ తెలిపారు. పోషణ్ పఖ్వాడా ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రోత్సహించడం ద్వారా బాల్యంలో ఊబకాయం నివారణపై కూడా దృష్టి పెడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై ముఖ్యంగా జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజన తండాలలో పోషణ్ పక్వాడ పై విస్తృతంగా అవగాహన చైతన్య కార్యక్రమాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించారు.అలాగేసామూహిక సీమంతాలు జరిగాయి. చివరిగా పోషక వారోత్సవాల ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. తదనంతరం క్షేత్రస్థాయిలో ఐసిడిఎస్ శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న పోషణ పక్వాడ పోషక ఆహార స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమములో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ , డిఆర్డీఏ పిడి నరసయ్య, ఐసిడిఎస్ పిడి తోట శ్రీదేవి, డి యం హెచ్ ఓ ఫైరోజా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, 12 ప్రాజెక్టుల

# బాబా ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి..

## జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్



పుట్టపర్తి, : శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మ దినోత్సవ వేడుకలలో భాగంగా జరిగే కార్యక్రమాలను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరపున ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి, సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులతో కలిసి బాబా ఉత్సవాలపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నవంబర్ మాసం లో జరగనున్న శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే వేడుకల్లో పాల్గొనేందుకు భారత దేశ ప్రధాని కూడా రానున్న తరుణంలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్ల చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీసు, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులతో జిల్లా అధికారులు సమన్వయ సహకారాలతో తమకు అప్పగించిన పనులను ఆయా శాఖల ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమాలలో చేపట్టవలసిన పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్షిస్తూ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇలా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రత్యేక హెలిప్యాడ్ ల ఏర్పాటుతో పాటు అదనంగా హైలిప్యాడ్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాల గుర్తింపు, భద్రతా చర్యలు ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు, రవాణా సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి సౌకర్యం, పట్టణ సుందరీకరణ పనులు, భక్త జనుల కోసం తాత్కాలిక బస్సు స్టేషన్లఏర్పాట్లు, తాత్కాలిక వసతి, మొబైల్ టాయిలెట్స్, చిత్రావతి నది సుందరీకరణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ ఉత్సవాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సవైద్య శిబిరాల ఏర్పాటు, పంచాయితీ మరియు మున్సిపల్ శాఖ ద్వారా పారిశుద్ధ్య పనులు, పార్కింగ్, విద్యుత్తు మరియు త్రాగునీటి సరఫరా లాంటి తదితర లాంటి ముఖ్య విభాగాల ద్వారా సేవలందించాల్సి ఉంటుందన్నారు.అలాగే మునిసిపాలిటీ పరిధిలో చేపట్టవలసిన పనులు కూడా ప్రణాళికాబద్ధంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. డిఆర్ఓ నేతృత్వంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు ప్రస్తుత పనులపై పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అలాగే హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు టూరిజం అధికారులు చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ ఆధ్వర్యంలో చిత్రావతి నది నందు గజ ఈతగాలను సిద్ధం చేయాలని, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి మున్సిపాలిటీ అధికారులు పుట్టపర్తి ఆర్డిఓ పర్యవేక్షణలో కార్యక్రమాలు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గౌరవ ప్రధానమంత్రి వచ్చి వెళ్లే వరకు చేయాల్సిన ఏర్పాట్ల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ పుట్టపర్తి డిఎస్పి ఆధ్వర్యంలో బుక్కపట్నం కర్ణాటక నాగేపల్లి, ఫైర్ ఆఫీసు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో వాహనాల పార్కింగ్ స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.వేడుకలలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చిన్న పొరపాట్లకు తావివ్వరాదన్నారు. విధుల్లో ఏవైనా సమస్యలు ఉంటే ఇప్పటినుండే జాగ్రత్తగా వాటిని పరిశీలించుకుని పరిష్కార మార్గాల చర్యలు చేపట్టాలన్నారు. జయంతి ఉత్సవాలకు హాజరయ్యే భక్తజనులకు మరియు సామాన్య ప్రజలకు అంతరాయాలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, సత్య సాయి ట్రస్ట్ సభ్యులు చలం రోమల్, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, డిపిఓ సమత, పోలీసు, దేవాదాయ, విపత్తు

## ఏమి కేతిరెడ్డి... తండ్రి పేరు పెట్టుకున్న కాలనీ అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటు.


-కాలనీ లోపడకేసిన సమస్యలపై స్పందించిన హరీష్.

-కేతిరెడ్డి హయాంలో ప్రతి పనికి కమీషన్లు.

-మంత్రి సత్య కుమార్ రాకతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ధర్మవరం.

-మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేసిన హిందూ టైగర్ హరీష్.

-బీజేపీలోకి భారీగా చేరికలు.



ధర్మవరం రూరల్ : తన తండ్రి పేరు పెట్టుకున్న కాలనీని కూడా అభివృద్ధి చేయలేకపోయిన అసమర్థ వ్యక్తి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అని ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణం 11వ వార్డు బిజెపి నాయకులు లాయర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో 11వ వార్డు వైసీపీ పార్టీకి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు నరేష్, హేమలత, నాగలక్ష్మి వారి అనుచర వర్గంతో కలిసి మంగళవారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ధర్మవరం బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ



కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన తండ్రి పేరు మీద కాలనీ ఏర్పాటు చేసినా, దానిలో కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. 10 సంవత్సరాలపాటు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి అయినప్పటికీ తన తండ్రి పేరు మీద ఉన్న కాలనీని అభివృద్ధి చేయకపోవడాన్ని ఏమని చెప్పాలని హరీష్ బాబు ప్రశ్నించారు. ధర్మవరం ప్రజలను కేతిరెడ్డి కబ్జాలు, దందాలతో ఇబ్బందులకు గురి చేశాడని చెప్పారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ పొందాలంటే నాయకుల సిఫార్సులతో పాటు కమిషన్లు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదని ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్య కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సత్యకుమార్ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత అవినీతిని అడ్డుకట్ట వేశారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారుని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ ఫలాలు అందిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎదురైన దుస్థితులకు నిదర్శనంగా కేతిరెడ్డి కాలనీలో డ్రైనేజ్, రోడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా ఉన్నాయని విమర్శించారు. అవినీతికి మరో పేరు కేతిరెడ్డి పాలన అని కేతిరెడ్డి వాట్సాప్ కాల్స్ చేసి బీజేపీలో చేరుతున్న వారిని బెదిరించడం ప్రారంభించాడన్నారు. ఆ బెదిరింపులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదనీ, మా నాయకుడు సత్య కుమార్ యాదవ్ కనుసైగ చేస్తే మా కార్యకర్తలైన సత్యన్న సేన సిద్ధంగా ఉంటుందని భరోసా కల్పించారు. సత్య కుమార్ దేశవ్యాప్తంగా అనేక ప్రముఖ నాయకులతో సంబంధాలు కలిగిన వ్యక్తి అని, ఆయన నిన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ని కలసి, ధర్మవరంలోని చేనేత కళ, నిమ్మలకుంట గ్రామంలో తోలు బొమ్మల కళాకారుల ప్రతిభను వివరించారని చెప్పారు. యూపీ ముఖ్యమంత్రి ని ధర్మవరం సందర్శనకు ఆహ్వానించారుని హరీష్ బాబు పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల విషయంలో రాజీ పడకుండా ప్రజలతో మమేకమై పనిచేస్తున్నామని ప్రజల అవసరాల కోసం తాను, మంత్రి కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామంటూ హరీష్ బాబు తెలిపారు. సత్యకుమార్ నాయకత్వంలో ధర్మవరం పట్టణం, గ్రామాలు, మరియు వెనుకబడి ఉన్న వీధుల్లో అభివృద్ధి సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, పంచవర్ష ప్రణాళిక నిధుల ఆధారంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, గూడ్స్ షెడ్ కొట్టాల, ఇందిరమ్మ కాలనీల అభివృద్ధి వంటి ఎన్నో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ రోజు ధర్మవరానికి అభివృద్ధి తాలూకు రూపం కనిపిస్తోంది అంటే అది పూర్తిగా సత్యకుమార్ శ్రమ ఫలితమే అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర,జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు,రూరల్ మాజీ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు,శ్యామ్ రావ్, బిల్లే శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, చంద్రమౌళి,డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, నరప్పచిన్న లింగమయ్య,జగ్గ నాగరత్నమ్మ,వరలక్ష్మి, దేవి ప్రియా,

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం

కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## సమస్యల పరిష్కారానికి పుట్టపర్తి కలెక్టరేట్ ముందు సిహెచ్ఓ ల ఆందోళన



పుట్టపర్తి : సమస్యలు పరిష్కరించాలని పుట్టపర్తి కలెక్టరేట్ ముందు సిహెచ్ఓ లు నిరసనలు వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్న మా సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలి అంటూ నినాదాలు చేశారు. మంగళవారం మధ్యాహ్నం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి,మమత కృష్ణవేణి, లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరానికి 69000 వేలు నష్టపోతున్నామని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆర్థికేతర సమస్యలు తీర్చే విధంగా హామీ ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లు తీర్చేంతవరకు మేము శాంతియుతమైన నిరసనలు చేస్తామని స్పష్టం చేశారు.ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించి ఇన్సెంటివులు సకాలంలో చెల్లించాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

## మంత్రి పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు.

-బియ్యం కార్డులకు, ఇంటి పట్టాల కు,

సీఎం రిలీఫ్ ఫండ్ లకు డబ్బులు అడిగితే తెలియచేయండి.

-బిజెపి పార్టీ పేరు చెప్పి చందాలు అడిగిన, అక్రమాలకు పాల్పడిన, భూ కబ్జాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలో 11వ. వార్డులో బిజెపి పార్టీ చేరిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్. మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హిందూ టైగర్ కగ్గోలు హరీష్ బాబు మాట్లాడుతూ...... మంత్రి సత్య కుమార్ యాదవ్ పేరు చెప్పి ఆక్రమాలకు పాల్పడితే సహించేది లేదు అని హెచ్చరించారు. ముఖ్యంగా పట్టణ నియోజకవర్గ వ్యాప్తంగా బియ్యం కార్డు. పింఛన్. ఇంటి పట్టాలు. సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తాము అని డబ్బులు ఎవరైనా అడిగితే. పట్టణంలో మంత్రి పేరు చెప్పి లేదా నా పేరు చెప్పి బీజేపీ పార్టీ పేరు చెప్పి చందాలు అడిగినా ఆక్రమవస్తులకు పాల్పడిన భూ కబ్జాలు చేస్తున్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలను ఎవరు పాల్పడిన నా దృష్టికి మా పార్టీ ఎన్ డి ఏ కార్యాలయం దృష్టికి తీసుకువచ్చిన 24/7 మీకు అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని స్వపక్షం - విపక్షం తేడా లేకుండా 100% మీకు న్యాయం చేస్తామని తెలిపారు. హరీష్ బాబు మరియు ముఖ్యంగా ధర్మవరం పట్టణంలో బిజెపి పార్టీ 40 వార్డులలు ఎవరిని అధికారికంగా వార్డు ఇన్చార్జిగా ప్రకటించలేదు. ధర్మవరం పట్టణ ప్రజలు గమనించ గలరని హరీష్ బాబు తెలియజేశారు.

## రైతులకు నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం .

4 కోట్లతో త్వరలో పెనుకొండ లో పోల్ సెంటర్ ప్రారంభం

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ కార్యాలయ నూతన భవనం ను ప్రారంభించిన మంత్రి సవితమ్మ



పెనుకొండ : రైతులకు నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లో విద్యుత్ వ్యవస్థ విధ్వంశం అయ్యిందన్నారు. .గోరంట్ల మండల కేంద్రంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కార్యాలయ%శీ% నూతన భవనం ను ప్రారభించిన మంత్రి సవితమ్మ .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ విద్యుత్ వ్యవస్థ విధ్వంసం చేశారని తెలిపారు.గత ప్రభుత్వం లో విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్ దానిని విధ్వంసం చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్ ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్నామన్నారు.4 కోట్లతో త్వరలో పెనుకొండ లో పోల్ సెంటర్ ప్రారంభిస్తున్నామన్నారు.సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానేఅమర్చుతున్నామన్నారు.త్వరలో గోరంట్ల మండలంలో రెండు సబ్ స్టేషన్ లకు భూమిపూజ చేయబోతున్నామన్నారు . ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మోటర్లకు మీటర్లు రద్దు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సురేంద్ర, డి ఈ,విద్యుత్ శాఖ అధికారులు గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల.. దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

వచ్చే వారం నుంచి అమల్లోకి కొత్త పన్ను




అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు. ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు.

### ప్రాణసంకటంగా ఆటోమొబైల్...

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది. ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్‌ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి.

### కుప్పకూలిన ఆటో షేర్లు...

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి. మొత్తంగా ఆటో ఇండెక్స్ ఒక్క శాతం తగ్గి 48,220.85కి పడిపోయింది. వీటితోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థల షేర్లు కూడా ఒత్తిడికి గురయ్యాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ షేరు 5.89 శాతం నష్టపోగా, సంవర్ధన్ మథర్‌సన్ ఇంటర్నేషనల్ 2.22 శాతం, భారత్ ఫోర్జ్ 2.30 శాతం, ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ 1.83 శాతం, రామ్‌కృష్ణ ఫార్జింగ్స్ షేర్లు పతనం చెందాయి.

### సుంకాలను తగ్గిస్తాం: భారత్...

కొన్ని అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. అయితే అగ్రరాజ్యం అమెరికా ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ప్రతియేటా భారత్ దిగుమతి చేసుకుంటున్నది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దిగుమతి చేసుకునే వస్తువులపై టారిఫ్‌ను 55 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.

# హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ టాప్-10లో అంబానీకి దక్కని చోటు అదానీ ఏ స్థానంలో ఉన్నారంటే..!



హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2025 టాప్-10 సంపన్నుల జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అబానీ స్థానం కోల్పోయారు. గత సంవత్సరంతో పోలిస్తే పెరిగిన అప్పుల కారణంగా అంబానీ సంపద రూ.లక్ష కోట్లు తగ్గింది. దాంతో ఆయన టాప్-10 నిష్క్రమించగా.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద ఊహించని విధంగా 82శాతం పెరిగి.. 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక 266 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ రెండోస్థానంలో ఉన్నారు. 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. మరో వైపు రూ.3.5లక్షల కోట్ల సంపదతో హెచ్‌సీఎల్‌కు చెందిన రోష్ని నాడార్.. టాప్-10 సంపన్న మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆమె తండ్రి శివ్ నాడార్ ఇటీవల హెచ్‌ఎస్‌ఎల్ 47శాతం వాటాను ఆమె పేరిట బదిలీ చేయడంతో ఐదో స్థానానికి చేరుకున్నారు. టాప్-10 జాబితాలో చోటు కోల్పోయిన ముఖేశ్ అంబానీ.. ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధన, రిటైల్ వ్యాపారాలతో ఇబ్బందిపడుతున్నది. నష్టాల నేపథ్యంలో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ సంపద తగ్గింది. అలాగే, హురున్ జాబితాలో భారత్‌లో అంబానీ కుటుంబం తొలి స్థానంలో నిలిచింది. సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రెండో స్థానంలో నిలిచింది. గత సంవత్సరంలో అదానీ నిరకర విలువ దాదాపుగా రూ.లక్ష కోట్లు పెరిగింది. ప్రస్తుతం అదానీ కుటుంబం ఆస్తులు రూ.8.4లక్షల కోట్లు. రోష్ని నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌కు చెంది దిలీప్ సంఘ్వీ కుటుంబం రూ.2.5 లక్షల కోట్లుగా ఉన్నది. ఆయన సంపద 21శాతం పెరగడంతో ఈ జాబితాలో ఐదోస్థానంలో నిలిచారు. అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు) , రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య పెరిగి 284కు చేరింది. గతంలో బిలియనీర్ల జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. మొత్తం సంపన్నుల సంఖ్య పెరగడం విశేషం. వీరి వద్ద మొత్తం ఉన్న సంపద రూ.98లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి అగ్రస్థానంలో కొనసాతున్నది. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్‌ని ముంబయి కోల్పోగా.. చైనాలో షాంఘై నగరం దక్కించుకున్నది.

# అమెరికాకు.. జీ హుజూర్ డిజిటల్ ట్యాక్స్ రద్దు..ఏప్రిల్ 1 నుంచే అమలు

గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం

ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న మోదీ సర్కారు

ఖజానా ఆదాయానికి వేల కోట్ల రూపాయల్లో గండి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నది సాధిస్తున్నారు. ఇతర దేశాల సంగతెలా ఉన్నా.. భారత్ మాత్రం ట్రంప్ ఆంక్షలకు తలొగ్గింది. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు ఉంటాయంటూ అగ్రరాజ్యాధినేత చేసిన హెచ్చరికలకు మోదీ సర్కారు బాగానే భయపడిపోతున్నది మరి. అమెరికా వస్తూత్పత్తులపై ఇప్పటికే దిగుమతి సుంకాలను మినహాయించడం లేదా తగ్గిస్తూ వచ్చిన కేంద్రం.. ఇప్పుడు అక్కడి టెక్ కంపెనీలకూ భారీ లాభాల్ని కట్టబెడుతూ డిజిటల్ ట్యాక్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి 'గూగుల్ ట్యాక్స్'గా పాపులరైన ఈ డిజిటల్ ట్యాక్స్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పేశారు.

### వేల కోట్లల్లో నష్టం...

2016 జూన్ 1న ఆన్‌లైన్ అడ్వర్టైజింగ్‌పై డిజిటల్ ట్యాక్స్ లేదా లెవలింగ్ ఫీ, ఈక్వలైజేషన్ లెవీని కేంద్రం తీసుకొచ్చింది. అంతేగాక 2020లో ఈ పన్ను పరిధిని మరింతగా విస్తరించింది. దేశీయంగా ఎలాంటి కార్యకలాపాలు లేకున్నా భారతీయ వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని దక్కించుకుంటున్న గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర విదేశీ డిజిటల్ సంస్థలే లక్ష్యంగా 6 శాతం పన్నును విధించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనే దీనిద్వారా కేంద్రానికి దాదాపు రూ.3,343 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ట్రంప్ సర్కారు తమ దేశ టెక్నాలజీ సంస్థలపై అడ్డగోలుగా భారత్ పన్నులు వేస్తోందని మండిపడుతున్నది. ప్రతీకార సుంకాల హెచ్చరికల సందర్భంగా ఈ విషయాన్ని నొక్కిచెప్పింది కూడా. ఈ నేపథ్యంలో ఆర్థిక బిల్లు 2025కి చేసిన 59 సవరణల్లో ఈ డిజిటల్ ట్యాక్స్‌ను ఎత్తివేస్తున్నట్టు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగగా, వచ్చే నెల మొదలు ఈ పన్నుకు బ్రేక్ పడనున్నది. ఇదే జరిగితే గూగుల్, మెటా, ఎక్స్, అమెజాన్ వంటి అమెరికా సంస్థలకు వేల కోట్ల రూపాయలు అప్పనంగా మిగిలినట్టే. ఇదే సమయంలో ఖజానా ఆదాయానికీ గండి పడ్డట్టే. నిజానికి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. గత ఏడాదే ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం లెవలింగ్ ఫీజును తొలగించామని, ఇప్పుడు ఆన్‌లైన్ ప్రకటనలపై పడుతున్న 6 శాతం డిజిటల్ ట్యాక్స్‌నూ ఎత్తివేస్తున్నామని గొప్పగా చెప్పుకొచ్చారు. తద్వారా మన చట్ట సభల నుంచే అమెరికాను మెప్పించే ప్రయత్నం మోదీ సర్కారు చేసేసింది.



### ట్రంప్ భేటీలోనే..

గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2030కల్లా ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అయితే మేము ప్రతీకార సుంకాలకు దిగితే భారత్‌పైనా ఆ ప్రభావం ఉంటుందని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో మోదీ.. వచ్చీరాగానే కొన్నింటిపై సుంకాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుని కోతలు పెట్టారు.

### నిపుణుల మాటేంటి?

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు 60 నుంచి 70 శాతం తగ్గుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. అలాంటప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అక్కడి ప్రజానీకానికే ఇబ్బందని అంటున్నారు. ఇక అమెరికా ప్రయోజనాల కోసం మన ఆదాయాన్ని వదులుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని అంటున్నావారూ ఉన్నారు. ఐటీ, ఆటో, స్టీల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు వచ్చిన ఇబ్బందేమీ లేదని, ప్రపంచ దేశాలు అమెరికాతో ఎలా వ్యవహరిస్తున్నాయో.. అలాగే భారత్ కూడా ఉండాలని సూచిస్తున్నారు.

# రైతు ఉత్పాదక సంఘాల ద్వారా విత్తనాభివృద్ధి


## పరిశోధనా సంచాలకులు డాక్టర్ పివి సత్యనారాయణ





విజయనగరం, : రైతు ఉత్పాదక సంఘాల ద్వారా ఉత్తరకోస్తాలో విత్తనాభివృద్ధి చేయాలని పరిశోధనా సంచాలకులు డాక్టర్ పివి సత్యనారాయణ చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతున్న ఉత్తరకోస్తా పరిశోధన మరియు విస్తరణ సలహామండలి సమావేశములో రెండవ రోజు మంగళవారం విత్తన అభివృద్ధి మీద చర్చ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పివి సత్యనారాయణ మాట్లాడుతూ, ఉత్తరకోస్తా జిల్లాల్లో ముఖ్యంగా అనకాపల్లి, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు కావలసిన వరి, నువ్వులు, వేరుశెనగ, గోగు, కట్టె జనుము, చిరుధాన్యాలకు రైతులే ఉత్పత్తి దారుల సంఘాలుగా తయారై, విత్తనాభివృద్ధి చేసుకొని అవసరమయిన విత్తనం తయారు చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న కమతాలకు జపాన్, చైనా పనిముట్ల నమూనాలు, యాంత్రికరణ వాడాలన్నారు. అనంతపురం నుంచి వచ్చిన డాక్టర్ విజయశంకరబాబు మాట్లాడుతూ, జిల్లా లలో ఉన్న చెరువులన్నిటి నుండి చెరువు మట్టిని పొలంలో వాడాలని సూచించారు. నేలలో చిసెల్ నాగలితో వేసవి దుక్కులు దున్నాలని చెప్పారు. రాష్ట్ర వరి ప్రధాన శాస్త్రవేత్త " డా" యు. గిరిజారాణి మాట్లాడుతూ, సన్న రకాలు మరియు మద్యస్థ మినికిట్ రకాలు ఆర్జి ఎల్ 7034, 7039 రానున్న రోజుల్లో రాగోలు పరిశోధనా స్థానం నుండి అందుబాటులోకి వచ్చే అవకాశముందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువు వేసి మాత్రమే తొలకరిలో వరి సాయం చేయాలని సూచించారు. చౌడు భూములలో అయితే యం.సి.యం రకాలను వాడుకోవాలని చెప్పారు. ఇంకా ఈ సదస్సులో రాష్ట్ర స్థాయి పప్పు జాతుల ప్రధాన శాస్త్రవేత్త డా. డి. మోహన్ రెడ్డి, నూనెగింజలు ప్రధాన శాస్త్ర వేత్త డె". వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయా పంటల దిగుబడి పెంచేందుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి విటి. రామారావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా? పాత్రో, డా. కె. లక్ష్మణ తో, నాలుగు జిల్లాల నుంచి ఎ.డి.ఎ లు, వ్యవసాయ మరియు అనుబంధరంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 న పోలిసెట్ పరీక్ష



(విజయనగరం, : ఈ నెల 30 న పోలిసెట్ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి తెలిపారు. మంగళవారం అయన ఛాంబర్ లో పోలిసెట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 8083 మంది అభ్యర్థులు 23 కేంద్రాల్లో హాజరు కానున్నారని, విజయనగరం లో 9 కేంద్రాలు, బొబ్బిలిలో 6 కేంద్రాలు , గజపతినగరం లో 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల కు అవసరమగు బస్సు లను ఏర్పాటు చేయాలనీ ఆర్.టి.సి వారికీ తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖాదికారులకు సూచించారు. వేసవి ని దృష్టి లో పెట్టుకొని పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కు అవసరమగు మందులను, ఓ.ఆర్.ఎస్ పాకెట్లను ఏర్పాటు చేయాలనీ డి.ఎం.హెచ్.ఓ కు ఆదేశించారు. రెవిన్యూ అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలనీ, డి.ఈ.ఓ కు, పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమీషనర్లకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలనీ పోలీస్ శాఖ వారికీ సూచించారు. ఈ సమావేశం లో ఆర్.టి.సి. విద్యుత్, పోలీస్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

## -రాష్ట్ర ఇరిగేషన్ శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ని కోరిన బీసీ నేత గొట్టాపు



విజయనగరం, : విజయనగరం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని బీసీ ఐక్య వేదిక కన్వీనర్ గొట్టాపు చిన్నం నాయుడు కోరారు.మంగళవారం జిల్లాకు చేరుకున్న ఆయనను జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో గొట్టాపు చిన్నం నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు.విజయనగరం జిల్లాలో రైతులు ఎక్కువగా వ్యవసాయం పై ఆధారపడి జీవనం కొనసాగిస్తారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.తారక రామతీర్థసాగర్ ప్రాజెక్టుతో పాటు మిగిలిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు.ఈ యన వెంట బీసీ ఐక్య వేదిక నాయకులు వంగపండు సింహాచలం జి.సూరిబాబు ఉన్నారు

# నాణ్యమైన జీడి పిక్కలను కొనుగోలు చేయాలి

## జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోబిక





పార్వతీపురం,: జీడి పరిశ్రమకు అవసరమైన ముడి సరుకు కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక సంబంధిత అధికారులను ఆదేశించారు. కొమరాడ మండలం చోళపాడు గ్రామంలోని జీడి పిక్కల కొనుగోలు కేంద్రాన్ని జేసీ మంగళ వారం సందర్శించారు.కొనుగోలు చేసిన జీడి పిక్కలను స్వయంగా పరిశీలించి, రికార్డుల మేరకు సక్రమంగా ఉన్నదీ, లేనిదీ తనిఖీ చేశారు. జిల్లాలో జీడి పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, కావున నాణ్యమైన జీడి పిక్కలను కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన జీడి పిక్కలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. జీడి బస్తాలను గిడ్డంగిలలో జాగ్రత్త పరచాలని, పరిశ్రమకు తరలించే వరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని జేసీ పేర్కొన్నారు. ముందుగా విడివికె సభ్యులు, జీడి రైతులతో సంభాషించిన ఆమె సంబంధిత అధికారులకు పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం మండల ఇంచార్జి, వెలుగు ఏపీఎం, మండల వ్యవసాయ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, వీడీవీకే సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సాలూరులోని నేటి జాబ్ మేళా వాయిదా

## జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె.సాయి కృష్ణ చైతన్య

పార్వతీపురం: సాలూరు శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాలలో నేడు జరగనున్న జాబ్ మేళా అనివార్య కారణాల వలన వాయిదా పడినట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె.సాయి కృష్ణ చైతన్య తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 23న శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల, సాలూరులో జాబ్ మేళా జరగనుందని ఇదివరకు ప్రకటించామని,అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడిందని, తదుపరి తేదీ త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# తారకరామా తీర్థసాగర్‌ను పూర్తిచేస్తాం

## త్రాగునీరు, పారిశ్రామిక అవసరాలకు ప్రాజెక్టు కీలకం

## జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు

## ప్రాజెక్ట్ బ్యారేజ్ పనులను పరిశీలించిన మంత్రి









విజయనగరం, : తారకరామా తీర్థసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గుర్ల మండలం ఆనందపురం వద్ద నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు బ్యారేజ్ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ముందుగా ప్రాజెక్టువద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను, ప్రాజెక్టు మ్యాపులను తిలకించారు. ప్రాజెక్టు ఇంజనీర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బ్యారేజ్‌ను పరిశీలించారు. ప్రజలనుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విజయనగరం పట్టణాన్ని త్రాగునీరు, భోగాపురం విమానాశ్రయానికి నీటి అవసరాలను తీర్చడమే కాకుండా, సుమారు 20వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో బ్యారేజ్ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ, గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. నిర్వహణ సైతం చేపట్టకపోవడంతో, ప్రాజెక్టు గేట్లు, ఇతర నిర్మాణాలు తుప్పుపట్టిపోయాయని తెలిపారు. ప్రాజెక్టు డైవర్షన్ కెనాల్ 60శాతం, సొరంగం పనులు 20 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. సుమారు 2.7 టిఎంసిల నీటిని నిల్వ ఉంచే రిజర్వాయర్ మట్టిగట్టు నిర్మాణ పనులు 60శాతం మేరకు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అలాగే ఆర్ అండ్ ఆర్ క్రింద దాదాపు రూ.175 కోట్లు పెండింగ్ ఉందని, దానిని చెల్లిస్తామని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించి, వాటిని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఉజ్వల భవిష్యత్ ఉండే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి సుమారు రూ.807 కోట్లు అవసరమని అంచనా వేశామని, ఆలస్యం అయితే ఈ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రం ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని, అయినప్పటికీ నిధులను సమీకరించి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఒక్క నీటిపారుదల శాఖకు సంబంధించే సుమారు 18,000 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఒకవైపు బకాయిలు తీరుస్తూ, అప్పులకు వడ్డీలు కడుతూ, రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగించాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. తారకరామా తీర్థసాగర్ ప్రాజెక్టు కోసం మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు చేసిన కృషిని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఈ పర్యటనలో నెల్లిమర్ల, రాజాం ఎంఎల్ఏలు లోకం నాగమాధవి, కోండ్రు మురళీమోహన్, మార్కెఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, తారకరామ తీర్థసాగర్ ఎస్ఈ స్వర్ణకుమార్, ఆర్‌డిఓలు సత్యవాణి, డి.కీర్తి, టిడిపి నాయకులు కిమిడి నాగార్జున, కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ప్రాజెక్టు డిఈలు, ఏఈలు, ఇతర అధికారులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో ఉత్తరాంధ్రా సస్యశ్యామలం చేస్తాం

## ప్రాధాన్యతా క్రమం లో జలవనరుల అభివృద్ధి

## గత ఐదేళ్ళలో జలవనరుల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసారు

## జిల్లాలోని సూక్ష్మ, మధ్య తరహ, భారీ ప్రాజెక్టుల పై

## సమీక్షించిన మంత్రి డా. నిమ్మల రామానాయుడు







విజయనగరం, : పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేసి గోదావరి నదీ జలాలతో ఉత్తరాంధ్రా ను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ జూన్ నాటికి పూర్తి చేసి గోదావరి నుండి వంశధార వరకు అనుసంధానం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర కు సాగు నీరందిస్తామన్నారు . అందుకోసం ఈ ఏడాది బడ్జెట్ లో 6500 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మంగళవారం మంత్రి తారకరామా తీర్థసాగర్ బేరేజ్ ను సందర్శించిన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జలవనరుల శాఖ అధికారులతో జిల్లాలోని సూక్ష్మ, మధ్య తరహ, భారీ ప్రాజెక్టుల పై సమీక్షించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పై స్వర్గీయ ఎన్.టి.ఆర్ నుండి నేటి చంద్ర బాబు నాయుడు వరకు ప్రత్యేక శ్రద్ధ చూపారని, గత ఐదేళ్ళలో నిర్లక్ష్యం వహించి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని, కనీసం నిర్వహణ కూడా కరువైందని అన్నారు. ఇక పై నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని, జలవనరుల అధికారులు కూడా పనులను ప్రాధాన్యతా క్రమం లో చేపట్టి సకాలం లో పూర్తి చేయడానికి కృషి చేయాలనీ తెలిపారు. తారకరామా తీర్థ సాగర్ బేరేజ్ పనులు 90 శాతం వరకూ పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్ట్ పూర్తి చేస్తే విజయనగరం పట్టణానికి తాగు నీరు , భోగాపురం ఎయిర్పోర్ట్ కు నీటి సరఫరా కు అవకాశం ఉంటుంది కావునా అత్యధిక ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఎక్కడైనా ఎటువంటి సమస్యలైనా ఉంటె శాసన సభ్యుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నెల్లిమర్ల శాసన సభ్యులు లోకం మాధవి మాట్లాడుతూ కుమిలి, సారిపల్లి లో ఆర్ అండ్ ఆర్ వేగవంతం చేయవలసిన అవసరం ఉందని తెలుపగా మంత్రి స్పందిస్తూ భూసేకరణకు పరిహారం కు సంబంధించిన అంశాలు 2 నెలల్లోగా పరిష్కరించాలని తెలిపారు. తోటపల్లి ప్రాజెక్ట్ సమీక్ష లో డిస్ట్రిబ్యూటరి మీదనున్న మైనర్, సబ్ మైనర్ పనులను వేగంగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళీ మాట్లాడుతూ రాజాం నియోజకవర్గం లో 25 వేల ఎకరాలకు సాగునీరందవలసి ఉండగా 20 వేల ఎకరాలకు మాత్రమే సాగునీటి సరఫరా జరుగుతోందని, నీటి వినియోగం సక్రమంగా జరగడం లేదని, లస్కర్లను నియమించాలని మంత్రిని కోరారు. తోటపల్లి ప్రాజెక్ట్ కు సంబంధించి పార్వతీపురం డివిజన్ లో 8 పనులు, రాజాం, చీపురుపల్లి లో 4 పనులు జరుగుతున్నాయని, ఏయే దశలలో ఉన్నాయని సంబంధిత అధికారులను మంత్రి ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు పని చేయకపోతే నోటీసు లు జారీ చేసి, బ్లాక్ లిస్టు లో పెట్టాలని, పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారుల పై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఆపరేషన్ అండ్ మైంటైనెన్స్ క్రింద 49 పనులకు ప్రతిపాదనలు పంపినట్లు రాజాం డి.ఈ తెలుపగా ప్రాజెక్టుల పనులను సంబంధిత శాసన సభ్యుల దృష్టి లో పెట్టి ప్రతిపాదనలు చేయాలనీ, పనుల ప్రగతిని కూడా శాసన సభ్యుల వారికీ తెలియజేయాలని మంత్రి సూచించారు. మడ్డువలస జలాశయం సమీక్ష లో పూడిక తీత , లైనింగ్, గుర్రపుడేక్క తొలగింపునకు ప్రతిపాదనలు పంపినట్లు డి.ఈ తెలుపగా ఈ ప్రాజెక్ట్ పరిధి లో 5 వేల ఎకరాల్లో గుర్రపు డెక్కతొలగింపు అత్యవసరమని శాసన సభ్యులు కొండ్రు మురళీ తెలిపారు. మంత్రి స్పందిస్తూ గుర్రపు డెక్క తొలగింపునకు డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడం సులువైన మార్గమని తెలిపారు. జంఝావతి ప్రోజెక్ట్ విషయం లో ఉన్న అంతర్ రాష్ట్రీయ సమస్య ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్ళి సరైన పరిష్కారం చేస్తామన్నారు. వట్టిగెడ్డ జైకా నిధుల నుండి చెల్లింపులు కాలేదని, రాష్ట్రం చెల్లించవలసిన వాటా ను గత ప్రభుత్వం చెల్లించలేదని అందువలన 16 వేల ఎకరాలకు అందవలసిన నీరు అందడం లేదని తెలిపారు. నారాయణపురం ఆనకట్ట క్రింద నున్న సాయన్న గెడ్డ క్రింద భూములు ప్రతి ఏడాది ముంపునకు గురవుతున్నాయని, దీని పై దృష్టి పెట్టాలని ఎం.ఎల్.ఏ కోండ్రు మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రతిపాదనలు పెట్టాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. గజపతినగరం కెనాల్ ప్రీ క్లోజర్ అయ్యిందని, రివైజేడ్ ప్రతిపాదనలు పంపాలని ,కొత్తగా పరిపాలనా ఆమోదం పొందవలసి ఉందని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ఎం.ఎల్.సి వేపాడ చిరంజీవి రావు, విజయనగరం ఎం.ఎల్.ఏ అదితి గజపతి రాజు, మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు, ఈ.ఎన్.సి ఎం.వెంకటేస్వర్రావు, నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్ డి.రం గోపాల్, విజయనగరం బొబ్బిలి ఎస్.ఈ లు స్వర్ణ కుమార్, అప్ప రావు, అన్ని ప్రాజెక్టుల డి.ఈ., ఏ.ఈ లు పాల్గొన్నారు.

### మంత్రి మీడియా బ్రీఫింగ్ :

ఆంధ్ర ప్రదేశ్ ను కరవు రహిత రాష్ట్రంగా మార్చాలనే ధ్యేయం తోనే పని చేస్తున్నామని మంత్రి డా. నిమ్మల రామా నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్ళలో ఉత్తరాంధ్ర ప్రాజెక్ట లను నిర్వీర్యం చేసిందని, కనీసం నిర్వహణా బాధ్యత కూడా తీసుకోలేదని ఎద్దేవా చేసారు. ఇరిగేషన్ వ్యవస్థను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్థాగునీటికి పెద్ద పీట వేస్తున్నారని, ప్రాధాన్యతా క్రమం లో ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రణాళికలు వేసారని తెలిపారు. ఐదేళ్ళలో 50 వేల కోట్ల ఆదాయాన్ని రైతులు కోల్పోయారని, తోటపల్లి బాలన్స్ పనులు 2014-19 కి 22 శాతం పూర్తి చేసి ఇస్తే ఐదేళ్ళలో సున్నా చేసారని తెలిపారు. తారకరామా తీర్థసాగర్ ను పూర్తి చేసి విజయనగరం పట్టణానికి,భోగాపురం ఎయిర్పోర్ట్ కు నీరందిస్తామని తెలిపారు. పోలవరం పూర్తి చేసి లెఫ్ట్ కెనాల్ ద్వారా జూన్ కల్లా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా నీరందిస్తామన్నారు.

# మే నెలాఖరులోగా సారా రహిత జిల్లా

## ముడిసరుకుల అమ్మకాలపై దృష్టి పెట్టాలి

## ఫిర్యాదులకోసం టోల్‌ఫ్రీ నెంబరు 14405

## జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



విజయనగరం, : మే 31 నాటికి సారా రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ కోరారు. నాటు సారాకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు 14405 కు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఎపి ప్రభుత్వ ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవోదయం 2.0 కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో నాటుసారా నిర్మూలన సమన్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, గ్రామాల్లో ఎక్కడా సారా తయారీ




గానీ, వినియోగం గానీ జరగడం లేదని అన్ని పంచాయితీల నుంచి తీర్మానాలు తీసుకొనే ప్రక్రియను మే 15లోగా పూర్తి చేయాలని కోరారు. అలాగే మండలాల నుంచి తీర్మానాలను కూడా త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. టోల్‌ఫ్రీ నెంబరు 14405కు విస్తృత ప్రచారం కల్పించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాల్లో ఈ నంబరుకు సంబంధించిన పోస్టర్లను ఉంచాలని సూచించారు. మహిళా సంఘాల సమావేశాల్లో ఈ నంబరుకు ప్రాచుర్యం కల్పించాలన్నారు. సారా తయారీ, రవాణా, విక్రయాలపై మరింత నిఘా పెట్టాలని, అలాగే ముడి పదార్థాల కొనుగోలు, రవాణాపైనా దృష్టి సారించాలని సూచించారు. సారా తయారీ, అమ్మకాల వృత్తినుంచి బయటపడిన 56 కుటుంబాలకు రుణాలు, ఆటోలు తదితర ఉపకరణాలను అందజేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించాలని ఆదేశించారు. ఏ గ్రామంలోనైనా గ్రామసభ పెట్టి తీర్మానం తీసుకున్న తరువాత కేసు నమోదుకాకూడదని స్పష్టం జెసి చేశారు. జిల్లాలో నవోదయం 2.0 కార్యక్రమం అమలు, తీసుకున్న చర్యలను ఎక్సైజ్ సూపరింటిండెంట్ బి.శ్రీనాధుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, డిఎస్‌పి వీరకుమార్, అబ్కారీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రోన్ సహాయంతో ఓపెన్ డ్రింకింగు రైడ్స్ నిర్వహించిన పోలీసులు

– విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

–నేర నియంత్రణలో డ్రోన్స్ వినియోగిస్తున్న విజయనగరం జిల్లా పోలీసులు

–శివారు ప్రాంతాల్లో ఓపెన్ డ్రింకింగు, పేకాట, కోడి పందాలు ఆడుతున్న వారిపై డ్రోన్స్ తో నిఘా







(విజయనగరం : విజయనగరం పట్టణం వన్ టౌన్, టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని శివారు ప్రాంతాల్లో ఏప్రిల్ 21న ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్ నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ – విజయనగరం 1వ, 2వ పట్టణ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఉడా కాలనీ, దుప్పాడ, అయ్యన్నపేట, గాజులరేగ, వైఎస్ఆర్ నగర్, నారాయణపురం, బాబామెట్ట ఏరియాల్లో బహిరంగ ప్రదేశాల్లో ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న వారిపై డ్రోన్ ను పంపి, శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్నట్లుగా నిర్ధారించుకొని, వారిపై రైడ్స్ నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న వారిపై 12 కేసులు, టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న వారిపై 9 కేసులను నమోదు చేసామన్నారు. పేకాట, ఓపెన్ డ్రింకింగు, ట్రాఫిక్ రెగ్యులేషను, జాతర్లు, దర్నాల నిర్వహణలో అనుమానస్పద వ్యక్తుల ఆచూకీని కనిపెట్టేందుకు డ్రోన్ వినియోగిస్తున్నామని, నేర నియంత్రణలోను, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్స్ ను వినియోగించా లని, శివారు ప్రాంతాలపై నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.



# జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలి...!

వైద్యులు హాజరుపై ఉన్న ఆరోపణలు లేకుండా చేయండి

ప్రసవాలు పెరగాలి... మాతా శిశు మరణాలు లేకుండా చూడాలి

రిఫరల్ కేసులు సంఖ్య తగ్గేలా చూడండి

జిల్లా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ తో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు



(పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ఛైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గం ఛైర్మన్ సిరిసుపిల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన జి.నాగ శివ జ్యోతి ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలి అన్నారు. వైద్యుల హాజరు పై ఉన్న ఆరోపణలు ఇకపై లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గిరిజన నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అధిక శాతం ఉండటం, వారంతా జిల్లా ఆసుపత్రి వైద్య సేవలపై ఆధారపడడం జరుగుతోందన్నారు. కాబట్టి జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఆసుపత్రి ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా శిశు మరణాలు లేకుండా చూడాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి నుండి విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు రిఫరల్ కేసులు తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నపిల్లలకు, రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఆసుపత్రిలో పనిచేసినప్పుడు అందించిన సేవలు జిల్లా ప్రజలకు మళ్లీ అందుతాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి డా. నాగభూషణ రావును కూడా జిల్లా ఆస్పత్రిలో అవకాశం కల్పిస్తే గతంలో ప్రజలకు అందిన మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి అవసరమైనవన్నీ ప్రభుత్వం సమకూర్చాలన్నారు. రోగుల రద్దీకి తగ్గట్టు వైద్యులు, టెక్నీషియన్లు, సిబ్బంది తదితర వసతులు కల్పించాలన్నారు., అవసరమైన అదనపు గదులు, మరమ్మత్తుల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన రావు ఆదేశాల మేరకు నిర్వహించటం జరిగిందనారు.

# అమరావతికి మద్దతివ్వండి




న్యూఢిల్లీ, : అమరావతిలో రాజధాని నిర్మాణం శరవేగంగా పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ మే 2న ప్రారంభించనున్న రాజధాని నిర్మాణం చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి డిల్లీకి చేరుకున్న చంద్రబాబు.. మంగళవారం అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్ర ప్రాజెక్టులు, పథకాల గురించి చర్చించారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రబాబును అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక నిర్ణయాలతో రాజధాని నిర్మాణం ఐదేళ్లు వెనక్కు వెళ్లిందని, ఈ పరిస్థితిని సరిదిద్ది ఏపీ ప్రజలకు ఒక భవ్యమైన రాజధానిని త్వరితగతిన నిర్మించేందుకు కేంద్రం పూర్తి మద్దతునివ్వాలని కోరారు. రాష్ట్రాన్ని గాడినపెట్టేందుకు గత 10 నెలల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన అమిత్ షాకు వివరించారు. కాగా, జగన్ హయాంలో పెద్దఎత్తున జరిగిన మద్యం కుంభకోణం గురించి కూడా చంద్రబాబు ఆయనకు వివరించినట్టు తెలిసింది. దీనితో పోలిస్తే ఢిల్లీ మద్యం కుంభకోణం చాలా చిన్నదని, దాని ద్వారా వచ్చిన అక్రమ ఆదాయాన్ని అనేక రకాలుగా మళ్లించారని ఆయన చెప్పినట్టు సమాచారం. జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు చర్చించారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం– బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్ర అటల్ భూజల్ యోజనపైనా కేంద్రమంత్రితో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో సీఎం సమావేశమయ్యారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కాగా, ఏపీలోని ఆక్వా రైతులను ఆదుకోవాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్‌కు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అమెరికా సుంకాల కారణంగా ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించారు. సీఫుడ్‌పై విధించిన 26శాతం సుంకాలు ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని వివరించారు. అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు,

## అర్చక బ్రహ్మ స్మార్త బ్రహ్మగా బ్రహ్మశ్రీ భమిడిపాటి రామకుమార్ శర్మ .

(విజయనగరం, : ప్రముఖ జ్యోతిష్యులు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య పురోహిత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయనగరం జిల్లా బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు, బ్రహ్మశ్రీ భమిడిపాటి రామ్ కుమార్ శర్మ అర్చక బ్రహ్మ .స్మార్త బ్రహ్మ అనే అవార్డులను సొంతం చేసుకున్నారు . ఇటీవల హైదరాబాద్ లో ఎన్ ఎస్ లైవ్ ఆస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ ఫౌండర్ డాక్టర్ సి నరసింహస్వామి చేతులు మీదగా




భమిడిపాటి రామకుమార్ శర్మ కు అర్చక బ్రహ్మ .స్మార్త బ్రహ్మ అవార్డులను ప్రసాంశ పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు, సేవకు రూపం నేను సైతం సమాజానికి సేవ చేయాలనే భావన




ఆలోచన అందరికీ రాదు ఒకవేళ వచ్చినా అందరూచెయ్యలేరు ఆ అవకాశం కొందరికి మాత్రమే లభిస్తుంది అలాంటి వారు మనకు అరుదుగా కనిపిస్తారు . సరిగ్గా అదే కోవకు చెందిన బ్రహ్మశ్రీ భమిడిపాటి రామ్ కుమార్ శర్మ, గడిచిన 40 సంవత్సరాలుగా జిల్లా అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘముల సమాఖ్య అధ్యక్షులు గా ఉంటూ బ్రాహ్మణ సంక్షేమం కోసం అహర్నిశలు ఆలోచన చేస్తున్నారు.

# సేవకు...... ప్రతిబింబం



బ్రాహ్మణకుటుంబాలలో వివాహానికి ముందు చేసే అత్యంత కీలకమైనకార్యక్రమం ఉపనయనం. వారి జీవితాల్లో ఆధ్యాత్మికంగా,వైదికంగా మలుపులు తిప్పే కార్యక్రమం ఉపనయనము





, నేటి రోజుల్లో ఉపనయనము చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్నదిగా మారిపోయింది.పేద బ్రాహ్మణులు ఉపనయనం పేరు తలుచుకుంటేనే, ఖర్చులు చూసి భయపడిపోతున్నారు. అయితే ఉపనయనం వారిజీవితంలో అత్యంత అవసరమైనది కాబట్టి, ప్రతిఒక్కరూ ఉపనయనం చేయించుకుని తీరాల్సిందే. అటువంటి ఖర్చుతోకూడిన ఉపనయనం ఉచితంగా చేస్తూ అందరి మన్ననలుపొందుతున్నారు,బ్రహ్మ శ్రీ భమిడి పాటి రామ్ కుమార్ శర్మ ,బ్రాహ్మణ సామాజిక వర్గంలో కూడా ఆర్థికంగా స్థితిమంతులున్నారు. అలాగే కడు పేదవారు కూడా ఉన్నారు,ఆర్థికంగా ఉన్నవారు కొంతవరకు దీన్ని తట్టుకోగలుగుతున్నారు.అయితే పేదవారు మాత్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి కారణం ఉపనయనం ఖర్చు లక్షల్లో ఉండటమే. ఇటువంటితరుణంలో మీకు నేను ఉన్నానని, భుజం మీద చేయివేసి ప్రోత్సహిస్తున్న వారిలో భమిడిపాటి రామ్ కుమార్ శర్మది ఒక ప్రత్యేక స్థానం అనే చెప్పాలి. గడిచిన 29 సంవత్సరాలుగా ఉచితంగా సామూహిక ఉపనయనాలను చేసిన భమిడిపాటి రామ్ కుమార్ శర్మ. అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు, 1994 సంవత్సరంలో ఈ బృహత్తరకార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. అప్పట్లో మొదలైన ఈ కార్యక్రమం నేటి వరకు

నిరాటంకంగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం వటువుల సంఖ్య పెరుగుతూనే వచ్చింది. అయినా ఆయన వెనక్కి తగ్గలేదు భయపడలేదు ఎంతమంది వటువులు పెరిగిన మరింత ఉత్సాహంగా

ముందుకు అడుగులు వేస్తున్నారు,అయితే ఎప్పటిలాగే గడిచిన సంవత్సరం కూడా ఉచితంగా సామూహిక ఉపనయనాలు చేసేందుకు ఆయన సిద్ధం అయ్యారు అదే సమయంలో పిడుగు లాంటి వార్త ,వినిపించింది ఆయన తల్లి స్వర్గస్తులైనారని. ఒకవైపు తల్లి మరణం బాధిస్తున్న మరోవైపు వారికి ఇచ్చిన మాట కోసం ఒడుగుకు గొడుగు పట్టిన వ్యక్తిత్వం ఆయనకు మాత్రమే సొంతం, ఇదే కదా మానవత్వం అదే భమిడిపాటి తత్వం. గురువు మాటే వేదంగా భావించిన శిష్యులు ఉపనయనాలకు ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామూహిక ఉపనయనాలను ఒంటి చేత్తో చేసి చూపించారు.భమిడిపాటి శిష్యులు... ఇది కదా ఆదర్శం సమాజ సేవకు నిలువెత్తు నిదర్శనం తనతో పాటు తన శిష్యులు కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గురువు మాటే వేదంగా భావించిన ఉపనయనాలను చేయడానికి సన్నాహాలు చేస్తూ బ్రాహ్మణ కుటుంబంలో ఆనందాన్ని సంతోషాన్ని నింపుతున్నారు, అందరి మన్ననలను పొందుతున్నారు ఈనెల 16న విజయనగరం కొత్తగ్రహారం శ్రీ సీతారామ కాశీవిశ్వేర దేవస్థానం లో29వ ఉచిత ఉపనయనాలను, ఆరుగురు వటువులుకు) వారి కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయంగా అంగరంగ వైభవంగా నిర్వహించి అందరి

# జిల్లాల ఎస్పీలతో క్రైమ్ రివ్యూ సమావేశం.....డిఐజి గోపినాథ్ జట్టి ఐపిఎస్

సంకల్పం కార్యక్రమంలో భాగంగా గంజాయి నిర్మూలనపై డీఐజీ గోపీనాథ్ జట్టి స్పష్టమైన ఆదేశాలు

నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు మరియు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశం

విశాఖపట్నం, : విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐ.పీ.ఎస్., రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణ, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ–అడిక్షన్, సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. కేసుల్లో ఉన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. గంజాయి రవాణాపై నియంత్రణ కోసం చెక్ పోస్టులు వద్ద నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారి పై ఉన్న (నాన్ బెయిలబుల్ వారెంట్లు) వెంటనే అమలు చెయ్యమని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి కేసులపై జాతీయ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా రివార్డు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఫోక్సో కేసుల బాధితులకు కలెక్టర్‌ల ద్వారా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళలు మరియు చిన్నారులపై




జరిగే నేరాల్లో నిందితులపై ప్రత్యేక హిస్టరీ షీట్లు తెరవాలని, వారి భద్రత కోసం శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణ, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు. నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు మరియు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం అత్యంత అవసరం. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఎలా అన్న విషయంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి మరియు సైబర్ క్రైమ్ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగించుకోవాలి అని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఐజీ తో పాటు జిల్లా ఎస్పీలు తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మహేశ్వర్ రెడ్డి, మాధవ

# ఉత్తరాంధ్ర సాగునీటి కల సాకారం దిశగా ప్రభుత్వం

చివరి ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యం: మంత్రి నిమ్మల రామానాయుడు

వంశధార ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి అధికారులకు ఆదేశాలు

శ్రీకాకుళం,: ఉత్తరాంధ్ర జిల్లాల సాగునీటి భవితవ్యాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పాత, కొత్త ప్రాజెక్టులన్నింటినీ సమాన ప్రాధాన్యతతో పూర్తి చేసి, ప్రతి చివరి భూమికి సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. మంగళవారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జలవనరుల శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.

### వంశధారపై ప్రత్యేక దృష్టి:

బి.ఆర్.ఆర్. వంశధార ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నేరడి సైడ్ వియర్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను వెంటనే తొలగించి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా హీరమండలం రిజర్వాయర్‌కు నిరంతరాయంగా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒడిశాతో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 88వ ప్యాకేజీలో 90 శాతం పనులు పూర్తయినా భూసేకరణలో జాప్యం, పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోవడంపై మంత్రి




రామానాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఆలస్యం చేస్తున్న ఏజెన్సీలకు తక్షణమే నోటీసులు జారీ చేసి, టెండర్ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులకు నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ, పనులు నెమ్మదిగా సాగుతుండటంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్ట ఎత్తిపోతల పథకం పూర్తయితే 12 టీఎంసీల నీరు హీరమండలం రిజర్వాయర్‌కు తరలించవచ్చని, ఇది కీలకమైన ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. రూ.145 కోట్ల విలువైన పనుల్లో రూ.22 కోట్ల పనులు పూర్తయ్యాయని, బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. గొట్ట బ్యారేజ్ అప్రాన్ పనుల కోసం రూ.12.81 కోట్ల టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు. వంశధార ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యం 2480 క్యూసెక్కులు అయినప్పటికీ, ప్రస్తుతం 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతోందని అధికారులు వివరించారు. 104 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. షట్టర్ల కుంభకోణంపై చర్చ సందర్భంగా, కోర్టు అనుమతి పొంది వెంటనే షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. రేగులపాడు ఆఫ్షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాల్లోని 108 గ్రామాలకు



సాగునీరు అందుతుందని, ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. భూసేకరణ సమస్యల పరిష్కారానికి స్థానికులతో చర్చలు జరుగుతున్నాయని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు వివరించారు. నాగావళి–వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని శాసనసభ్యులు కూన రవికుమార్ కోరారు. నారాయణపురం ఆయకట్టు కింద 33 కిలోమీటర్ల హై లెవెల్ కెనాల్ నిర్మించి 5000 ఎకరాలకు కొత్తగా నీరు అందించనున్నట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు తమ కలల ప్రాజెక్టుగా అభివర్ణించారు. సమావేశంలో భాగంగా తమ్మినేని పాపారావు నారాయణపురం ఆనకట్ట పై కూడా సుదీర్ఘంగా సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. రణస్థలం పైడి భీమవరం పారిశ్రామిక వాడకు సాగినీటి ప్రాజెక్టుల నుంచి నిరంతరాయంగా నీటి సరఫరా ఉండేలా చొరవ చూపాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ ఈశ్వర రావు కోరారు. కళింగపట్నం, అంబల్ల వలస ఎత్తిపోతల పథకాల పనులు పూర్తి చేయాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మంత్రిని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి, శాసనసభ్యులు గొండు శంకర్, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్ రామ్ గోపాల్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఈఈ పొన్నాడ సుధాకర రావు, వంశధార ఎస్ ఈ తిరుపతి రావు, జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు సమీక్షకు హాజరయ్యారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com